TIMES OF VARTHA (11-08-24)maa_times of varha main (13-2).qxd 8/11/2024 6:34 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | ఆదివారం, 11 - ఆగష్టు - 2024 | సంపుటి : 16 | సంచిక : 17 | పేజీలు 08 | వెల : 6/-


# తెలంగాణకు స్టాన్‌ఫోర్డ్ సహకారం

- ప్రభుత్వ భాగస్వామ్యంతో కార్యకలాపాలు ..
- ముఖ్యమంత్రికి యూనివర్సిటీ బృందం లేఖ
- బయోడిజైన్ రంగంలో నైపుణ్యాల అభివృద్ధికి చేయూత

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు కాలిఫోర్నియాలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ ముందు కొచ్చింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి డి. శ్రీధర్‌బాబు నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీని సందర్శించింది. స్టాన్‌ఫోర్డ్ బైర్స్ సెంటర్ ఫర్ బయోడిజైన్ విభాగంలోని సీనియర్ ప్రతినిధులతో ఆ బృందం సమావేశమైంది. ఈ సందర్భంగా హెల్త్ కేర్ రంగంలో కొత్త ఆవిష్కరణలు, విద్య, నైపుణ్య అభివద్ధి తదితర అంశాలపై చర్చించారు. తెలంగాణలో ఏర్పాటు చేసే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, న్యూ లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీల్లో భాగస్వామ్యం పంచుకోవాలంటూ ప్రభుత్వం వారిని ఆహ్వానించింది. పరస్పరం అధునాతన పరిజ్ఞానాన్ని పంచుకునే కార్యక్రమాలతో పాటు ఉమ్మడిగా పరిశోధనలు నిర్వహించాలనే అభిప్రాయాలు ఈ సమావేశంలో వ్యక్తమయ్యాయి. రాష్ట్రంలో స్టాన్ ఫోర్డ్ బయోడిజైన్ శాటిలైట్ సెంటర్ ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలపై చర్చలు జరిగాయి. బయోడిజైన్ ఆవిష్కరణలను అకడమిక్, హెల్త్ కేర్ విభాగాలకు అనుసంధానం చేయాలని తన ఆలోచనలను రేవంత్ ఈ సందర్భంగా వారితో పంచుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ స్టాన్‌ఫోర్డ్ లాంటి ప్రఖ్యాత యూనివర్సిటీతో భాగస్వామ్యం పంచుకోవటం తెలంగాణ యువత భవితకు కొత్త బాటలు వేస్తుందన్నారు. ఇప్పటికే దేశంలో పరిశ్రమలు, కొత్త ఆవిష్కరణలతో తెలంగాణ ముందంజలో ఉందని చెప్పారు. స్టాన్‌ఫోర్డ్ బయోడిజైన్ లాంటి ప్రపంచ స్థాయి విభాగాలు కలిసి వస్తే స్కిల్స్ డెవలప్‌మెంట్‌లో ప్రభుత్వం ఆశించిన లక్ష్యం నెరవేరుతుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రభుత్వానికి తగిన సహకారం అందిస్తామని యూనివర్సిటీ బయోడిజైన్ విభాగం అధిపతులు డాక్టర్ అనురాగ్ మైరాల్, డాక్టర్ జోష్ మాకోవర్ ఈ సందర్భంగా ప్రకటించారు. తమ ఆసక్తిని వ్యక్తం చేస్తూ



సీఎం రేవంత్ రెడ్డికి లేఖను అందించారు. భారీ వైద్య పరికరాల పరిశ్రమ అభివృద్ధితో రాష్ట్రంలో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రస్తావించారు. వైద్య పరికరాల విద్య, కొత్త ఆవిష్కరణలకు తమ మద్దతు ఉంటుందని లేఖలో పేర్కొన్నారు.

# అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు

- వచ్చే ఏడాది నుంచి రేషన్ సన్నబియ్యం
- చౌక ధర దుకాణాల ద్వారా పంపిణీ
- కుటుంబ వివరాలతో ఆరోగ్యశ్రీ స్మార్ట్‌కార్డులు
- కొత్త రేషన్ కార్డులపై ప్రజాభిప్రాయ సేకరణ గ్రామాల్లో రూ.లక్షన్నర,
- పట్టణాల్లో 2 లక్షల ఆదాయ పరిమితి
- మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయాలు

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

వచ్చే ఏడాది నుంచి చౌక ధర దుకాణాల ద్వారా సన్నం బియ్యం పంపిణీ చేయాలని.. కొత్త తెల్ల రేషన్ కార్డుల జారీ విధి విధానాలపై నియమించిన మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది. చౌక ధర దుకాణాలు, మధ్యాహ్న భోజన పథకం ద్వారా ఏటా 24 లక్షల టన్నుల దొడ్డు బియ్యం పంపిణీ చేస్తుండగా, సగంపైగా దారి మళ్లుతోందని గుర్తించింది. దీనికి అడ్డుకట్ట వేసేందుకు.. ప్రతి ఒక్కరూ తినడానికి అనువుగా ఉండేలా చౌక ధర దుకాణాల ద్వారా సన్నబియ్యంఅందజేయాలని పేర్కొంది. రేషన్ కార్డులతో పాటు రాజీవ్ ఆరోగ్య శ్రీ కార్డులను స్మార్ట్ కార్డుల రూపంలో ఇవ్వనున్నారు. కుటుం



బం సమగ్ర ఆరోగ్య వివరాల (హెల్త్ ప్రొఫైల్)తో రాజీవ్ ఆరోగ్య శ్రీ కార్డులు జారీ చేయాలని సూచించింది. ఆరోగ్య శ్రీ ప్రయోజనం కోసం కొందరు తెల్ల కార్డులు తీసుకుంటున్నారని.. వేర్వేరుగా జారీ చేస్తే ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) లక్ష్యం నెరవేరుతుందని అభిప్రాయపడింది. మంత్రివర్గ ఉప సంఘం సమావేశం శనివారం సచివాలయంలో పౌర సరఫరాలు, నీటి పారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. వైద్యారోగ్య, రెవెన్యూ శాఖల మంత్రులు దామోదర రాజనరసింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. పట్టణాల్లో రూ.2 లక్షల్లోపు, గ్రామాల్లో రూ.లక్షన్నర వార్షికాదాయం లేదా మాగాణి 3.50 ఎకరాలు లేదా చెల్క 7.5 ఎకరాల లోపు ఉన్నవారికే తెల్ల కార్డులివ్వాలని ప్రతిపాదించింది. పెండింగ్‌లో పది లక్షల దరఖాస్తులున్నట్లు పేర్కొంది. ఏపీ, తెలంగాణల్లోనూ కార్డులున్న వారికి

మిగతా 8లో..





# తూతూ మంత్రంగా ముగిసిన స్వచ్ఛదనం - పచ్చదనం?

- తూతూ మంత్రంగా సాగిన ప్రభుత్వం ప్రకటించిన ప్రణాళిక?
- చెత్త సేకరించే వాహనాలకు జిపిఎస్ వ్యవస్థ సమకూర్చారా?
- డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధుల నివారణకు చేపట్టిన చర్యలు లేంటి?
- నీరు నిలిచే ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ సమకూర్చారా?
- స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ప్రతి వార్డులలో శిథిలావస్థలో చేరిన భవనాలు.. గోడలను గుర్తించారా..?
- పట్టణ ప్రథమ పౌరుడికే డెంగ్యూ వ్యాధితో అస్వస్థ.? మరి ప్రజల పరిస్థితి ఏంటి?

**టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి**

తెలంగాణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచాలనే లక్ష్యంతో పల్లెలు,పట్టణాలలో పరిశుభ్రత పచ్చదనాన్ని పెంచేలా ఐదు రోజులపాటు ప్రతి వార్డులలో నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బృహత్తర ప్రణాళికను రూపొందించి అట్టహాసంగా ప్రారంభించాలని రాష్ట్రంలోని 127 మున్సిపాలిలా అధికారులకు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రతి మున్సిపాలిటీ పరిధిలో ఐదు రోజులపాటు ప్రణాళికబద్ధంగా ప్రతివార్డు స్పెషల్ అధికారులు నిర్వహించేందుకు రోజువారి కార్యక్రమాలను రూపొందించి శ్రీకారం చుట్టాలని ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ప్రతి పట్టణాలలోని ప్రతి వార్డులలో నెలకొనివున్న మౌలిక సమస్యలను పరిష్కరించేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాల వివరాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయా మున్సిపాలిటీలకు జారీ చేసింది.అంతేగాక ప్రాణాంతక డెంగ్యూ, మలేరియా వ్యాదులు ప్రజలకు సోకకుండా అదేవిధంగా, కొత్తగా ఇంకుడు గుంతల ఏర్పాట్లపై దృష్టి సారించాలని ప్రభుత్వం ఆయా కమిషనర్లతో కోరిన విషయం తెలిసిందే. ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టాల్సిన ఈ బృహత్తర కార్యక్రమంలో స్థానిక నాయకులు, స్వయం సహాయక బృందాలు,ఆయా అవార్డులలోని యువత, వార్డ్ కమిటీల సభ్యులతో ప్రతిరోజు సమావేశాలు నిర్వహించి ప్రభుత్వం సూచించిన వివరాలను ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీలు తీయాలని కోరిన విషయం తెలిసిందే. అంతేగాక పాఠశాలల ఆవరణాలలో మొక్కలు పెంచడం,వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించడం,ప్లాస్టిక్ వాడటంవల్ల కలిగే దుష్ప్రభావాలను వారిలో అవగాహన కల్పించడమే గాక బస్టాండ్లు, టీ స్టాండ్ కూడల్లలో నిలుచుండే ప్రజలను అవగాహన కల్పించాలని ప్రభుత్వం కోరిన విషయం తెలిసిందే. అంతేగాక ఆయా వార్డులలో శిథిలావస్థలలో ఉన్న భవనాలు, గోడలను గుర్తించి వాటిని తొలగించేందుకు చర్యలు చేపట్టాల్సింది ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రతి వార్డులోని ప్రతి ఇంటి అవర్ణాలలో కలిగి ఉన్న ఖాళీ స్థలాలలో కనీసం ఆరు మొక్కలు నాటడం వంటి చర్యలు చేపట్టాలని ప్రభుత్వం కోరింది. కాగా ఈ కార్యక్రమం ప్రారంభమైన ఐదు రోజులలో అనగా ఈనెల 9న ముగించాల్సింది గా ప్రభుత్వం కోరిన విషయం కూడా తెలిసింది. ఈ మేరకు మున్సిపాలిలో ఈనెల ఐదు నుండి తొమ్మిది తేదీలలో పట్టణంలో కలిగి ఉన్న 35 వాళ్లలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం లో భాగంగా ప్రతి వార్డులలో స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో పనులు చేపట్టేందుకు 25 మంది కార్మికులు, ఒక జెసిబి, ఒక ట్రాక్టర్ తో పాటు డోజర్ ను కూడా సమకూర్చారు. కానీ మున్సిపల్ సిబ్బంది ఖాళీ స్థలాలలో పెరిగిన పిచ్చి చెట్లు తొలగించేందుకు నియమించబడ్డ సిబ్బంది డెంగ్యూ మలేరియా వ్యాధి దోమలకు నిలయమైన చెట్లను సమూలంగాతొలగించలేక పోయారన్న ఆరోపణలు కోకా కొల్లాలు. అంతేగాక తెలంగాణ ప్రభుత్వం సూచనల మేరకు ఏ వార్డులో కూడా ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా సభలు సమావేశాలు నిర్వహించిన దాఖలాలు కనిపించలేదని ఆయా వార్డుల ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతి వార్డులలో నీరు నిలుచున్న ప్రాంతాలలో ప్రాణాంతక దోమలు కూర్చోకుండా చేసేందుకు ఆయిల్ బాల్స్ ను ఏర్పాటు చేయలేదని, అంతేగాక సీజనల్ వ్యాధుల భారీ నుండి పడకుండా చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమాలను చేపట్టలేదని ప్రజలు విచారం వ్యక్తపరుస్తున్నారు. ప్రతి వార్డు ప్రజలకు త్రాగునీటిని అందించే ట్యాంకులను క్లోరినేషన్ తో శుభ్రపరచకపోవడంతో అనేక వార్డులలో బురద నీరు సరఫరా అవుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తపరిచారు. అంతేగాక వార్డులలో రోడ్లకి

మిగతా 8లో..

# వయనాడ్‌కు చేయూతనిస్తాం


**తిరువనంతపురం:** వయనాడ్ జిల్లాలో కొండచరియల విలయ బాధిత ప్రాంతాల్లో సహాయ, పునరావాస కార్యక్రమాలకు కేంద్రం సాధ్యమైనంతగా చేయూత ఇస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ శనివారం హామీ ఇచ్చారు. కొండచరియలు విరిగిపడిన దుర్ఘటనలో ప్రాణాలతో బయటపడినవారి గురించి ప్రతి ఒక్కరూ ప్రార్థిస్తున్నారని, అవి పలు కుటుంబాల కలలను 'ఛిద్రం చేశాయ'ని మోడీ అన్నారు. ఈ విపత్తులో సర్వస్వం కోల్పోయినవారికి సాయం చేయడంలో కేరళ ప్రభుత్వానికి కేంద్రం అండగా నిలుస్తుందని ప్రధాని చెప్పారు. కొండచరియలు విరిగిపడిన దుర్ఘటనలో ఇంత వరకు 226 మంది ప్రాణాలు కోల్పోగా, 130 మందికి పైగా గల్లంతు అయ్యారు. వాస్తవ పరిస్థితి సమీక్ష కోసం, కొండచరియల విలయ బాధితుల పునరావాసానికి ఒక ప్లాన్ రూపకల్పన కోసం వయనాడ్‌లోని జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధాని మోడీ మాట్లాడారు. విలయం సంభవించినప్పటి నుంచి తాను 'ఇక్కడివారిని సంప్రదిస్తున్నాన'ని, నిరంతరం తాజా సమాచారం అందుకుంటున్నానని ఆయన తెలియజేశారు. ప్రాణాలతో బయటపడినవారి నుంచి వారు గమనించిన, అనుభవించినవాటి గురించి తాను విన్నానని ఆయన చెప్పారు. కొండ చరియలు విరిగిపడడాన్ని ప్రకృతి 'ప్రకోపం'గా ఆయన అభివర్ణించారు. కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్, ముఖ్యమంత్రి పినరయి విజయన్, కేంద్ర మంత్రి సురేష్ గోపి, విపత్తు ప్రదేశం సమీపంలో మకాం వేసి ఉన్న క్యాబినెట్ సబ్ కమిటీ మంత్రులు, సీనియర్ అధికారులు, స్థానిక పాలనా యంత్రాంగం అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



శనివారం ఉదయం 11 గంటలకు ఎయిర్ ఇండియా వన్‌లో దిగిన కన్నూర్ విమానాశ్రయం నుంచి హెలికాప్టర్‌లో వయనాడ్‌కు మోడీ చేరుకున్నారు. వయనాడ్‌కు వచ్చే ముందు ఆయన ఐఎఎఫ్ హెలికాప్టర్‌లో నుంచి చూరల్‌మల, ముందక్కై, పుంచిరిమట్టం విలయ బాధిత ప్రాంతాలను సర్వే చేశారు. ఆ తరువాత ఆయన వయనాడ్‌లోని కల్పెట్టలో ఎస్‌కెఎంజె హయ్యర్ సెకండరీ స్కూల్‌లో దిగి, రోడ్డు మార్గంలో చూరల్‌మలకు వెళ్లారు. మోడీ అక్కడ విలయం తరువాత సైన్యం నిర్మించిన 190 అడుగుల నిడివి బెయిలీ వంతెనపై నడుస్తూ విపత్తు నష్టాన్ని సర్వే చేశారు. జూలై 30 నాటి విలయంలో నష్టాన్ని స్వయంగా చూసేందుకు చూరల్‌మల మీదుగా ఆయన నడిచారు. మోడీ సహాయ శిబిరాల్లో ఒకదానిని

మిగతా 8లో..

## శిఖం భూమి కబ్జాపై విచారణ..



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ

బాన్సువాడ పట్టణంలోని కల్కి చెరువు భూమిని కొందరు రియల్ ఎస్టేట్ నిర్వాహకులు కబ్జా చేసిన విషయాన్ని ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. దాదాపు రెండున్నర ఎకరాల శిఖం భూమి ఆక్రమించి వెంచర్లు ఏర్పాటు చేసిన విషయంపై ఫిర్యాదు అందడంతో వెంటనే విచారణ జరిపి ,పూర్తి నివేదికను అందించాలని కలెక్టర్ ఆశిష్ సం గవాన్ ను ప్రభుత్వం ఆదేశించింది. దీంతో ఆయన బాన్సువాడ ఆర్డిఓ తో విచారణ చేస్తున్నారు.

## టీటీడీ ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టిన ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజ్

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండలంలోని తిమ్మాపూర్ వెంకటేశ్వర ఆలయంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని శనివారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు అందజేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిమ్మాపూర్ వెంకన్న దయతో రాష్ట్రంలోని రైతులు ప్రజలు సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఆనందంగా ఉండాలని దేవున్ని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజును ఆలయ కమిటీ సభ్యులు శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శంభు రెడ్డి, నాయకులు కాలేక్, సాయిబాబా, నరసరాజు, ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

## ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజును సన్మానించిన దుర్గి గ్రామ మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం నస్రుల్లాబాద్ మండలం లోని దుర్కి గ్రామంలో మున్నురూ కాపు సంఘం ఆధ్వర్యంలో నూతనంగా పదవి భాద్యతలు స్వీకరించి మొదటి సారిగా వచ్చిన సందర్భంగా మున్నూరు కాపు సోదరులు శనివారం సన్మానించడం జరిగింది ఈ కార్యకరమములో మున్నురూ కాపు అధ్యక్షులు పురం చందర్ , మాజీ సర్పంచ్ శ్యామల , మోహన్ , శ్రీనివాస్. , గారు సుధాకర్ , మహేష్ , డాక్టర్ వెంకటేశం, తదితరులు, పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం పచ్చదనంపై వ్యాస రచన పోటీలు..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు స్వచ్ఛత, పచ్చదనం వల్ల కలిగే లాభాలపై ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాన్సువాడలోని బీసీ బాయ్స్ హాస్టల్ లో వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా ఏఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అయ్యాల సంతోష్ మాట్లాడుతూ.. బాల్యం నుంచే విద్యార్థులకు స్వచ్ఛత పరిశుభ్రత అంశాలపై పట్టు సాధించాలని పోటీలు నిర్వహించామన్నారు. ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు తెలిపారు. స్వచ్ఛత వల్ల వ్యాధులను సైతం దరికి రాకుండా చేయవచ్చని ఆయన విద్యార్థులకు సూచించారు. దీనిపై విద్యార్థులు వారి ఇళ్లల్లో అవగాహన కల్పించాలని ఆయన కోరారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు విద్యార్థులు వీరేశం, అజయ్, అభిరామ్ లకు ఆయన బహుమతులను అందజేశారు.. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు వస్సి, కుమ్మరి సాయికుమార్, కవిత, మౌలానా, తదితరులు, పాల్గొన్నారు.

## బ్రాహ్మ కుమారీస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్

టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్



మండలంలోని బస్వాపూర్ గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా ప్రజాపిత బ్రహ్మ కుమారీలు కామారెడ్డి ఇన్చార్జి జయ, చంద్రకళ, గంగాదేవి, రోజా, రాణి, వసంత,స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి దయాకర్ రెడ్డి కి మిషన్ భగీరథ ఏఈ శ్రీనివాసరావు, గ్రామపంచాయతీ సిబ్బందికి రాఖీ కడుతూ రక్షాబంధన్ యొక్క గొప్పతనాన్ని తెలియజేశారు. విశ్వంలో అక్క చెల్లెలు, అన్నా తమ్ముళ్ల అందరూ కలిసిమెలిసి ఉండాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరికి మిఠాయిలు తినిపించారు. ముందస్తుగా ప్రతి ఒక్కరికి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# అన్ని రంగాలలో మహిళాల సమానత్వం కోసం బలమైన పోరాటాలు నిర్మించాలి

### ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జి. ఝాన్సీ

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




అన్నీ రంగాలలో మహిళల సమానత్వం కోసం బలమైన పోరాటాలు నిర్మించాలని పి వో డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు జి. ఝాన్సీ మహిళలకు పిలుపునిచ్చారు. నిజామాబాద్ నగరంలో ద్వారకానగర్ ఐఎఫ్టియు కార్యాలయంలో పిఓడబ్ల్యు నిజామాబాద్ జిల్లా 7వ మహాసభ నిర్వహించారు. ముందుగా పి ఓ డబ్ల్యు జెండాను జిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణ ఎగుర వేశారు. అనంతరం ఏర్పాటు చేసిన జిల్లా మహాసభలో రాష్ట్ర అధ్యక్షురాలు జి. ఝాన్సీ మాట్లాడుతూ సమాజంలో మహిళల పోరాటాల ఫలితంగా ప్రభుత్వాలు అనేక చట్టాలు తీసుకు వచ్చాయని, కానీ నేడు ప్రభుత్వాలు మహిళా చట్టాలను అమలు చేయటం లేదని అన్నారు. కోట్లాడి సాధించుకున్న హక్కులను ప్రభుత్వాలు వెనక్కి తీసుకోపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా హక్కుల కోసం నిరంతరం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. దేశ వ్యాప్తంగా వయస్సుతో సంబంధం లేకుండా మహిళలపై అత్యాచారాలు, హత్యలు, దాడులు చేస్తున్నారని వాటిని అరికట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మనువాద భావజాలం, సామ్రాజ్యవాద విషసంస్కృతి లో బాగంగానే ఇలాంటివి జరుగుతున్నాయి అని అన్నారు. స్థిరమైన ఉపాధి అవకాశాల కోసం పోరాడాలని, 33 శాతం మహిళా రిజర్వేషన్స్ అమలు చేయాలని, మత్తు పదార్థాలు, మద్యానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

నిజామా బాద్ జిల్లాలో విప్లవాత్మక మార్పు కోసం మహిళలు చైతన్య వంతమై, బలమైన పోరాటాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో వక్తలుగా వచ్చిన సీపీఐ (ఎం ఎల్) న్యూడె మోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, పి ఓ డబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పిట్ల సరిత ప్రసంగిస్తూ.. ఆటవిక యుగం నుంచి సమాజ పరిణామ క్రమంలో అభివృద్ధిలో మహిళా పాత్రే కీలకం అన్నారు. నేటికీ మహిళలు ప్రాధాన్యత ఉంటే మహిళ పథకా లు, మహిళల చుట్టూ రాజకీయాలు, దేశ రాజకీయాలను ప్రభా వితం చేస్తున్నారో అర్థం అవుతుంది అన్నారు. స్త్రీ, పురుష సమానత్వానికై ఈ ప్రభుత్వాల మీద పోరాడాలని అన్నారు. జిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో పి ఓ డబ్ల్యు నగర అధ్యక్ష, కార్యదర్శులు నీలం లక్ష్మి, జి. సంజన, పద్మ, చిట్టెక్క, వెల్పూర్ లక్ష్మి, అనంతక్కా, భారతి, డిశెట్టి రాధ, పుష్పలత, అనురాధ శైలజ, సుమారు 100 మంది మహాసభ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సన్నాహిక సమావేశంలో పాల్గొన్న ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం లోని నస్రుల్లా బాద్ మండల కేంద్రంలో మీర్జాపూర్ , దుర్కి , బస్వాయిపల్లి కంశేటి పల్లి గ్రామంలో యువజన కాంగ్రెస్ సన్నాహిక సమావేశం శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు హాజరయ్యారు. రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ అనేది కాంగ్రెస్కు వెన్నుముక అంతేకాకుండా పెద్దపెద్ద నాయకులు కేంద్రస్థాయిలో అనేక పదవుల్లో పనిచేశారని వాటికి మూల కారణం యువ జన కాంగ్రెస్సేనని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు మమ్మద్ అబ్దుల్ ఖలేక్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అసద్ బిన్ మోసిన్, మండల మైనారిటీ అధ్యక్షులు యూసుఫ్ , పెర్క శ్రీను పురం వెంకటి , శ్యామల , మోహన్ , జకీర్, నియోజక వర్గ అధ్యక్షులు మధు సూదన్, మన్సూర్ , ఎంపీటీసీలు, మాజీ జెడ్పిటిసిలు,మాజీ ఎంపీపీలు,మాజీ సర్పంచులు, ముఖ్య సీనియర్ కాంగ్రెస్,యువజన కాంగ్రెస్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## శ్రావణ మాసం సందర్భంగా ద్వాదశ జ్యోతిర్లింగాలకు ప్రత్యేక పూజలు..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



శుభ శ్రావణమాసం ఆరవ రోజురోజుఅయ్యప్ప ఆలయంలో ఉన్న 12 జ్యోతిర్లింగాలకు శనివారం అంగరంగ వైభవంగా రుద్రాభిషేకం క్షీరాభిషేకం పంచామృతాభిషేకాలతో అభిషేకాలకు వచ్చిన అమ్మ స్వాములు ,అయ్య స్వాముల తోటి ఆలయ పూజారులు వేదమంత్రాలతోటి అభిషేకములు ఆరవరోజు చేయించడం జరిగింది. శ్రావణమాసం పూర్తి అయ్యేంతవరకు రోజు ఉదయం ఏడు గంటలకు అభిషేకము లు ప్రారంభం అవుతాయని అమ్మ స్వాములు ,అయ్యా స్వాములు, ఇంకా పెద్ద ఎత్తున విచ్చేసి అద్వాదశ జ్యోతిర్లింగాల కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ తరఫున ఆలయ అధ్యక్షుడు ముదిరెడ్డి విట్టల్ రెడ్డి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ స్వాములు, అయ్య స్వాములు, ఆలయ కమిటీ ప్రతినిధులు, హిందూ బంధువులు, తదితరులు, పాల్గొన్నారు.

## పార్టీ మనుసులో మారిన కండువా కప్పుకొని కాంగ్రెస్ నాయకులు..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్స్వాడ నియోజకవర్గం లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే గా గెలిచినా పోచారం శ్రీనివాస్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులతో కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఆయన వెనుకున్న నాయకులు, కార్యకర్తలు, ఇప్పటి దాకా కాంగ్రెస్ పార్టీ లో చేరలేదు .అయిన పోచారం పై ఉన్న అభిమానం తో కాంగ్రెస్ పార్టీ స్టేటస్ లు వాట్సాప్ లో పెట్టి మేము కాంగ్రెస్ అనే నినాదం తో జై కాంగ్రెస్ అంటున్నారు. మరి వీళ్ళు బిఆర్ఎస్ పార్టీ కి రాజీనామా ఇవ్వలేదు. కాంగ్రెస్ పార్టీ లో కూడా చేరలేదు. ఎలా కాంగ్రెస్ పార్టీ లో చేరినట్టు అని నియోజకవర్గ ప్రజలు ప్రశ్నించుకుంటున్నారు. తెలంగాణ మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ పార్టీ మారిన ఎమ్మెల్యే ల పై కోర్ట్ లు కేసు వేయడం జరిగింది. కోర్ట్ నిర్ణయం ఇచ్చేంతవరకు ఈ ఎమ్మెల్యే లు కండువా వేయదు అనే మాటలు వినబడుతున్నాయి,పార్టీ మారిన ఎమ్మెల్యే లు కండువా వేయడానికి బయపడుతున్నారు మరిపుడు అయన వెనుకున్న నాయకులు ఎలా కండువా కప్పి పార్టీ లో చేర్చుతారని కొందరు రాజకీయ మేధావులు ప్రశ్నిస్తునారు?అటు బిఆర్ఎస్ వద్దు, కాంగ్రెస్ ముద్దు, 10సంవత్సరాల అధికారం సరిపోలేదు ఇంకా అధికారం లో ఉండాలి అన్ని పనులు అనుకున్నటు జరగాలని జై కాంగ్రెస్ నినాదం తో పార్టీ మనుసులో మారిన వారి పరిస్థితి ఏంటి అన్నట్టు స్థానిక ప్రజలు ప్రశ్నించుకుంటున్నారు?మరి వీరు కండువా వేసుకుంటేనే కాంగ్రెస్ పార్టీ లో చేరినట్టు అని కొందరు సీనియర్ కాంగ్రెస్ నాయకులు వారి పై మండ్డి పడుతున్నారు. గత 10సంవత్సరాలు మమల్ని కాంగ్రెస్ అనే నినాదం తో చిన్న చూపు చూసారు. మరి ఇప్పుడు అధికారం మారిన తరువాత ఇదే కాంగ్రెస్లోరావాలనుకుంటున్నారు. అహకారం అధికారం పరిమితం కాదని కొందరు కాంగ్రెస్ పార్టీ రాజకీయ నాయకుల అభిప్రాయం.

# సేవలను గుర్తించిన మానవహక్కుల ప్రపంచ సంస్థ

### ప్రపంచ మానవ హక్కుల సంస్థ కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గా ముదాం శ్రీధర్ నియామకం

టైమ్స్ ఆఫ్ వార్త – బిక్కనూర్

కామారెడ్డి జిల్లా బిక్కనూర్ మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన ముదాం శ్రీధర్ పటేల్ సమాజంలో ఈయన చేసే సేవలు తన సొంత ఊర్లో పేద కుటుంబాలకు నిత్యావసర సరకులు ఇస్తూ, ఊళ్ళో ఎవరైన మరణించినటువంటి అట్టి కుటుంబాలకు తన వంతుకు తోచిన ఆర్థిక సహాయం చేస్తూ ,సామజిక మాధ్యమాల ద్వారా ఎంతో మందికి ఫండ్ రేజింగ్ చేపిస్తూ ,మరీ ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలోనే ఎవరికి రక్తం కావాలన్నా క్షణాల్లోనే రక్తం అవసరం ఉన్నవాళ్ళకి రక్తం ఇప్పిస్తూ, తాను ఇస్తూ కొన్ని వేలమంది జీవితాలను కాపాడిన గొప్ప వ్యక్తి, మరియు తన మరణాంతరం శరీరంలో ఉన్న అన్ని అవయవాలను దానం చేయడానికి ముందుకువచ్చిన మహోన్నతుడు ముదాం శ్రీధర్ పటేల్ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న శ్రీధర్ ను ప్రపంచ మానవ హక్కుల సంస్థ గుర్తించి బెల్జియం దేశంలో ఉండే వాళ్ళ ప్రధాన కార్యాలయం నుండి ఫోన్ ద్వారా అభినందనలు తెలిపి శ్రీధర్ పటేల్ ను కామారెడ్డి జిల్లా ప్రపంచ మానవ హక్కుల సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమించి ఇంకా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలనీ సంస్థ వారు కోరారు.

## సుదర్శన యాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం కుటుంబ సభ్యులు...

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలంలోని తిమ్మాపూర్ తెలంగాణ తిరుమల దేవస్థానం లో శ్రావణమాసం మొదటి శనివారం సందర్భంగా నిర్వహించిన సుదర్శన యాగం లో మాజీ స్పీకర్ ,ఎమ్మెల్యే, పోచారం శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోచారం షంబురెడ్డి, పోచారం కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

## శుభకార్యంలో పాల్గొన్న మాజీ జడ్పిటిసి ద్రోణవల్లి సతీష్ మహారాజ్

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలం కిష్టాపూర్ గ్రామంలో శనివారం నిర్వహించిన శుభకార్యం లో మాజీ జడ్పిటిసి ద్రోణవల్లి సతీష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కిష్టాపూర్ గ్రామానికి చెందిన హట్కరి అనూష బాయి శేష రావు చిన్న కుమార్తె రేఖ శుభకార్యం (పతనం) లో పాల్గొని వధువును ఆశీర్వదించారు. ఆయన వెంట నాయకులు కమలాకర్ రెడ్డి, సత్యనారాయణ, పెరిక అంబయ్య, పుల్లేని బాబురావు, సాయిలు, ఆత్మరామ్, తదితరులు, పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ అమలు చేయాలి



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కోలిండియా మాదిరిగా హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని, అఖిల భారతీయ కథాన్ మజ్దూర్ సంఘ్(బిఎంఎస్) జాతీయ కార్యవర్గ సభ్యులు, కాంట్రాక్ట్ కార్మికుల మానిటరింగ్ కమిటీ సభ్యులు పులి రాజిరెడ్డి వెల్లడించారు. రాంచీలో నిర్వహించిన మానిటరింగ్ కమిటీ సమావేశానికి బిఎంఎస్ తరపున పులి రాజిరెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారని సింగరేణి కోల్ మెన్స్ కార్మిక్ సంఘం (బిఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా బొగ్గు గనుల్లోని వివిధ విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు కనీస వేతనం చెల్లింపు, తదితర విషయాలకై ఏర్పాటు చేసిన మానిటరి కమిటీ సమావేశం శనివారం సీసీఎల్ లోని రాంచీలో నిర్వహించడం జరిగిందన్నారు. సమావేశంలో కోలిండియా యాజమాన్యం, బిఎంఎస్, హెచ్ఎంఎస్, ఏఐటీయూసీ, సిఐటియు ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారన్నారు. ఈసందర్భంగా ముందుగా రాంచీ లోని ఆరుగడ్డ ప్రాంతంలోని వివిధ విభాగాలలో కార్మికులను ప్రతినిధి బృందం సంప్రదించి, కనీస వేతనాల అమలు, సామాజిక భద్రత విషయాలపై ఆరా తీశారని తెలిపారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు హైపవర్ కమిటీ వేతనాల ప్రకారం చెల్లించాలని, సామాజిక భద్రత సీఎంపిఎఫ్, ఈఎస్ఐ, పిహెచ్డి, ప్లే డే లు, పర్మినెంట్ కార్మికులకు అమలు చేసిన విధంగా మౌలిక సదుపాయాలు అమలు చేయాలని బిఎంఎస్ ప్రతినిధి పులి రాజిరెడ్డి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారని తెలిపారు. బొగ్గు గనులకు చెందిన అన్ని ప్రాంతాల కార్మికులకు ఒకే రకమైన వేతనం, ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో యాజమాన్యం ప్రతినిధులుగా సిసిఎల్ డైరెక్టర్ (పి), మహానది కోల్ ఫీల్డ్ డైరెక్టర్ (పి), కార్మిక సంఘాల ప్రతినిధులుగా బిఎంఎస్, హెచ్ఎంఎస్, సిఐటియు, ఏఐటియుసి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలోని భీమారంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని భీమారం మండల కేంద్రంలోని రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి, పుష్పాలతో అంజలి ఘటించారు. అనంతరం ప్రతి ఇంటికి జాతీయ జెండాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భీమారం మండల అధ్యక్షుడు బోర్లకుంట శంకర్, కన్వీనర్ ఏల్పుల సతీష్, మండల ప్రధాన కార్యదర్శులు మాడెం శ్రీనివాస్, వేల్పుల రాజేష్, కార్యదర్శి ఆకుదారి శంకర్, మంతెన సుధాకర్, మహిళా మోర్చా నాయకురాలు మేడి విజయ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

హైదరాబాద్లోని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు నివాసంలో శనివారం బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి మంత్రి జూపల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రతాప్ సింగ్, ఎలమంచిలి శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, హైమద్, తదితరులు, పాల్గొన్నారు.

## చంద్రగౌడ్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు





**టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్**

బిక్కనూర్ మండల కేంద్రంలో శనివారం కబడ్డీ, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి బిక్నూర్ ఎస్సై సాయి కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఆటల పోటీలు పెట్టడం ఎంతో సంతోషమని అన్నారు. యువకులు ఇండ్లలో ఉంటూ ఫోన్లకు అలవాటు పడకుండా ఒక్కతాటిపై తీసుకురావడానికి ఎంతో కృషి చేస్తున్నటువంటి చంద్రగౌడ్ యూత్ ఫోర్స్ సభ్యులకు ఎస్సై అభినందించారు. అలాగే ఇలాంటి అమూల్యమైన సమయాన్ని మండల క్రీడాకారులకు కేటాయించి పోటీలను నిర్వహించడం అనేది చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో చంద్ర యూత్ ఫోర్స్ సభ్యులు గంధం సంజయ్, ఎండి సమీర్, శివకృష్ణ, మధు, ఎల్లం, అజయ్, యువజన సభ్యులు పాల్గొన్నారు.

### వలిగొండ టిఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**టైమ్స్ ఆఫ్ వార్త - వలిగొండ**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి. పట్టణ అధ్యక్షులు అప్రోజ్ జిల్లా నాయకులు పడమటి మమతా నరేందర్ రెడ్డి ముద్దసాని కిరణ్ రెడ్డి సురకంటి వెంకటరెడ్డి దాసిరెడ్డిగూడెం మాజీ సర్పంచి సంజీవరెడ్డి కొండూరు వెంకన్న కీసరి రాంరెడ్డి మండల నాయకులు బొడిగె లింగస్వామి ఐటి పాముల ప్రభాకర్ రామచంద్రు ఉండాడి వెంకటేశం ఈ కార్యక్రమంలో పాల్గొని. కేక్ కట్ చేసి బర్త్డే సంబరాలు నిర్వహించినారు. తదనంతరం గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్లి అక్కడ పేషెంట్లకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించినారు. నాయకులు మాట్లాడుతూ పైల్ల శేఖర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బోనగిరి నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని. ప్రభుత్వ నిధులే కాకుండా ఆయన సొంత నిధులు కూడా కేటాయించి నియోజకవర్గన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసినారని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఆదివాసీల అభివృద్ధికి కృషి చేయాలి

### ఆదివాసీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్ది భార్గవ్

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని ఆదివాసీల సంఘం జిల్లా అధ్యక్షులు పెద్ది భార్గవ్ డిమాండ్ చేశారు. ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముందుగా పట్టణంలో ఆదివాసీల జెండాను ఆవిష్కరించి, అనంతరం మద్ది రామచందర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం భార్గవ్ మాట్లాడుతూ, అడవిని నమ్ముకుని, ఇలాంటి కల్మషం లేని వ్యక్తులు ఆదివాసులని తెలిపారు. గత కొన్ని ఏండ్లుగా ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల, ఆదివాసీలు అభివృద్ధికి నోచుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక పథకాలు తీసుకువచ్చి, నిరుద్యోగులకు సబ్సిడీ రుణాలు అందజేయాలని, అదేవిధంగా ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, నిధులు కేటాయించాలని, అప్పుడే ఆదివాసీల అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. మందమర్రిలో 1/70 యాక్ట్ ఏజెన్సీ చట్టం అమల్లో ఉన్నప్పటికీ, కొంతమంది రియాల్టర్లు దానిని నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. అప్పటికైనా ఆదివాసీల హక్కులను ప్రభుత్వం కాపాడాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల హక్కుల కోసం నిరంతరం పోరాటం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీల సంఘం నాయకులు రాజకుమార్, అరుణ్ కుమార్, రాయమల్లు, శ్రీధర్, భీమ్ సేన్, ఆకాష్, కౌశిక్, లడ్డు, మదన్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహన తనిఖీ

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**



మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో గ్రామంలోని బైపాస్ రోడ్లో చింతకాని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహన తనిఖీ నిర్వహించారు. హెల్మెట్ ధరించకుండా, లైసెన్స్ లేకుండా, పరిమితికి మించి ప్రయాణికుల్ని రవాణా చేసే వారిపై జరిమానా విధించారు. కార్యక్రమంలో చింతకాని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాగులవంచ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సన్మానం



**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**

మధిర బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ నాగులవంచ గ్రామ శాఖ ఆధ్వర్యంలో లింగాల కమల్ రాజుని బిఆర్ఎస్ మండల నాయకులు ఖమ్మం రైతు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, వంకాయలపాటి లచ్చయ్య, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సిలువేరు సైదులు, చింతకాని మండల రైతు బంధు నాయకులు నెల్లూరు రమేష్, మధిర ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ అంబటి వెంకటి, నాగులవంచ శ్రీ కోదండ రామస్వామి, శ్రీ గజగిరి లక్ష్మీనరసింహస్వామి, దేవాలయం మాజీ చైర్మన్, సామినేని బాబురావు, టిఆర్ఎస్ పార్టీ చింతకాని మండల నాయకులు అంబటి సైదేశ్వర్ రావు దళిత బంధు నాయకులు మొండితోక వీరనాగయ్య, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తోటకూరి చిన్న, అంబటి సత్యంఘనంగా సన్మానించడం జరిగింది.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**

నిరుపేదల ఆరోగ్యానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా భరోసా కల్పిస్తుందని చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని రాఘవాపురం గ్రామానికి చెందిన పుట్టపర్తి బాలస్వామి 60,000-/, దొప్పల రామ 35,000-/, పుట్టపర్తి సుధ 31,500,/కోదుమూరు పోసగానిరమ 47,500-/ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలోజిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, కాంగ్రెస్ నాయకులు పెంట్యాల అప్పారావు, వేముల సతీష్, శితిమోదు ఆదినారాయణ, కొల్లి గోవిందారావు,ఆవుల నాగేశ్వరరావు, వనం నాగేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ని కలిసిన ఓబిసి మోర్చా నాయకులు స్వామి యాదవ్

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మదాసు స్వామి యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండి సంజయ్.. స్వామి యాదవ్ ను అభినందిస్తూ పార్టీ బలోపేతం కోసం పని చేయలని, కష్టపడే కార్యకర్తలను పార్టీ ఎప్పుడు ప్రోత్సహిస్తుందని ఆయన తెలిపారు.

## పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి

### అంబటి వెంకటేశ్వరరావు

**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**



నిరుపేదల ఆరోగ్యానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా భరోసా కల్పిస్తుందని చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని మత్కేపల్లి గ్రామానికి చెందిన కిమంజూరైన చెక్కులు వేముల వీరభద్రం 50,000, బండి వీర గోపి 32,500, గోద సంపతి 30,000, చింతల పెద్ద మంగమ్మ 24,000, తిరుపతి వెంకయ్య 16,000 బండి జ్యోతి 26 500, 1,80,000 విలువగల సీఎం 5 రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కసిఫార్సు మేరకు లబ్దిదారులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం విషయంలో పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు తెలంగాణ ప్రభుత్వం సీఎం సహాయనిధి కింద చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలోమత్కేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంచం కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు పగడాల లింగయ్య ,సొసైటీ డైరెక్టర్ వలమల రామారావు, వలమల నాగేశ్వరరావు, బండి ఉపేందర్, వలమల చలమయ్యనర్సంశెట్టి శ్రీనివాసరావు,నర్సంశెట్టి దేవేంద్రరావు, బొలికొండ వెంకట్ నారాయణ,బండి ఉపేందర్ గోద ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ నాగ్ నాథ్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ రూరల్ ఎస్ఐ నాగ్ నాథ్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. బోధన్ నుండి బదిలీ పై వెళ్తున్న సందర్భంగా శనివారం సాయంత్రం పట్టణంలోని రూరల్ ఠాణాలో ఎస్ఐ నాగ్ నాథ్ ను సాలూర మండలంలోని హున్సా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. పూల మాలలు వేసి శాలువాతో సత్కరించారు.

# విజయవాడ హైవే రోడ్డుకు ఆనుకొని ఉన్న దుకాణాలతో ప్రమాదాలు

### జిహెచ్ఎంసి ట్రాఫిక్ అధికారులు చోద్యం చూస్తున్నారంటూ మండిపడ్డ జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ కొప్పుల

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

మన్సూరాబాద్ డివిజన్ చింతలకుంట అండర్ పాస్ రోడ్డు సరస్వతి నగర్ వెళ్లే విజయవాడ నేషనల్ హైవే రోడ్డుకు ఆనుకొని దర్జా పేరు చెప్పుకొని దుకాణాలు ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ కు ఇబ్బందులు ఎదురు కావడంతో పాటు నిత్యం రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్న జిహెచ్ఎంసి ట్రాఫిక్ పోలీసు అధికారులు చోద్యం చూస్తున్నారని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నరసింహారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో కలిసి ఆయన రోడ్డు పై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి మాట్లాడుతూ విజయవాడ నేషనల్ హైవే రోడ్, సరస్వతి నగర్ రహదారి మార్గంలో దాదాపు 25 పైగా కాలనీలకు సంబంధించిన వాహనాల రాకపోకలకు ఈ రోడ్డును ఉపయోగిస్తారని దర్జా పేరు చెప్పుకొని రోడ్డుకు ఆనుకొని పలు దుకాణాలు పెట్టించి వ్యాపారం చేస్తున్నారని, అక్కడే టర్నింగ్ ఉండడంతోటి పలు ప్రమాదాలు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని దీనిపై జిహెచ్ఎంసి ట్రాఫిక్ ఆర్ అండ్ బి అధికారులు అధికారులు సమన్వయంతో దుకాణాలను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సరస్వతి నగర్ కాలనీ అధ్యక్షులు ధర్మారావు, ప్రధానకార్యదర్శి మురళి గౌడ్, సతీష్ కుమార్, సత్యప్రియ, వెంకటరమణ, ప్రవీణ్, వెంకటేష్, జగన్, నరసింహ గౌడ్, విజయభాస్కర్, సందీప్,



సుబ్బారావు, సురేష్ బిజెపి నాయకులు పాతూరి శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు.

## జేఎన్టీయూ యూనివర్సిటీ రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జేఎన్టీయూ యూనివర్సిటీ క్యాంపస్‌లో జేఎన్టీయూ హైదరాబాద్, నిపుణ సోసైటీ వారు పరావస్త క్రియేటివ్ ఫౌండేషన్ , లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ జాబ్ మేళాలో యూనివర్సిటీ పరిధిలో గల అన్ని ప్రైవేట్ , అటన మస్ ఇతర డిగ్రీ ఇంటర్మీడియట్ కాలేజీ విద్యార్థులు దాదాపుగా 10 వేల మంది హాజరు అయ్యారు. జాబ్ మేళా కు పలు సాఫ్ట్ వేర్ కంపెనీ లు, హార్డ్ వేర్ కంపెనీ లు, పలు ప్రవేట్ బ్యాంకు లు అనేక ఫార్మ్ కంపెనీ లు, మేనేజ్ మెంట్ సంస్థ లు, ఐటీ కంపెనీ లు, రాంకీ బిల్డర్స్ సంస్థ, పలు పేరు గల వివిధ రంగాలకు చెందిన సంస్థ లు పాల్గొన్నట్లు యూనివర్సిటీ ఇండస్ట్రియల్ ఇంటరాక్షన్ డైరెక్టర్ డా ఏ రజినీ తెలియచేశారు. ఎలాంటి రిజిస్ట్రేషన్ రుసుము లేకుండా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుంది, అని నిర్వా హకులై న నిపుణ సోసైటీ వారు పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ , లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ రాంకీ ఫౌండేషన్ వారు తెలియచేశారు..





## జిల్లా స్థాయి చదరంగం పోటీలను సద్వినియోగం చేసుకోండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జిఎఫ్) ఆధ్వర్యంలో జిల్లా చెస్ అసోసియేషన్ సహకారంతో అండర్-14, అండర్-17 చదరంగం క్రీడాకారులకు నిర్వహిస్తున్న జిల్లా స్థాయి చెస్ టోర్నమెంట్, ఎంపిక పోటీలను జిల్లాలోని చెస్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర చెస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎండి సిరాజ్ ఉర్ రెహమాన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు దామెర్ల సిద్దయ్య, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా చెస్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈగ కనకయ్య లు శనివారం ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మంచిర్యాలకు చెందిన నారాయణ ఆసుపత్రి సౌజన్యంతో పట్టణంలోని బురదగూడెంలోని లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాలలో బాలబాలికలకు జిల్లా స్థాయి చదరంగం పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనడానికి ఆసక్తిగల అండర్ -14 విభాగం చెస్ క్రీడాకారులు జనవరి 1, 2011 తరువాత జన్మించి, ఆరో తరగతి చదువుతూ ఉండాలని, అదేవిధంగా అండర్ -17 విభాగంలో పాల్గొనే క్రీడాకారులు జనవరి 1, 2008 తరువాత జన్మించి ఉండాలని సూచించారు. క్రీడాకారులు తమ పాఠశాల నుండి బోనఫైడ్, ఆధార్ కార్డు జిరాక్స్ లు తీసుకొని రావాలన్నారు. ప్రతి పాఠశాల నుండి అండర్-14 విభాగంలో ఇద్దరు బాలురులు, ఇద్దరు బాలికలు, అదేవిధంగా అండర్-17 విభాగంలో సైతం ఇద్దరు బాలురులు, ఇద్దరు బాలికలు మాత్రమే పాల్గొనాలని తెలిపారు. ఈ పోటీలు ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్(ఏఐసిఎఫ్) నిబంధనల ప్రకారం స్విస్ లీగ్ పద్ధతిలో నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలో గెలిపిందన క్రీడాకారులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక అవుతారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి చెరుకు ఫణిరాజా లు హాజరుకానున్నారని తెలిపారు. మరిన్ని వివరాలకు పాఠశాల పిఈటి కే కుమార్, చీఫ్ ఆర్బిటార్ అంబాల కల్పన లను, సెల్ నెంబర్లు 8978146456, 9989789406 లను సంప్రదించాల్సిందిగా సూచించారు. అదేవిధంగా పాఠశాల యాజమాన్యాలు సోమవారం లోపు తమ పాఠశాల చెస్ క్రీడాకారుల పేర్లు పైన తెలిపిన వాట్సాప్ నెంబర్ లకు పంపించాల్సిందిగా సూచించారు.

# జిల్లా విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రభుత్వం నిబంధనలు తుంగలో తొక్కి, ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలకు కొమ్ముకాస్తూ, వారికి అనుకూలంగా వ్యవహరిస్తున్న పాఠశాల విద్య శాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖల జిల్లా అధికారులపై చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకుడు చిప్పకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతి నెల రెండో శనివారం సెలవుదినం సందర్భంగా విద్యాసంస్థలకి సైతం సెలవు ప్రకటిం చాలని రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేసిన, జిల్లాలోని కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు సెలవు దినాన్ని ప్రకటించకుండా, తరగతులు నిర్వహిస్తూ, విద్యార్థులను, బోధన, బోధనేతర సిబ్బందిని మానసికంగా, శారీరకంగా హింసిస్తున్నప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారులకు ఏమాత్రం పట్టడం లేదని ఆరోపించారు. ప్రైవేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతూ, ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ, సెలవు దినాల్లో సైతం ఇష్టారాజ్యంగా తరగతులు నిర్వహించడాన్ని ఐక్య విద్యార్థి సంఘాలుగా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ప్రైవేటు విద్యా సంస్థలు సెలవు దినాల్లో సైతం తరగతులు నిర్వహిస్తున్నప్పటికీ సదరు ప్రైవేట్ యజమాన్యాలపై విద్యాశాఖ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకుండా చూసి చూడనట్లు వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. జిల్లా పాఠశాల విద్యాశాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు స్పందించి, సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తున్న పాఠశాల, కళాశాల



గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు రేగుంట క్రాంతి కుమార్, పూరెళ్ల నితిష్ తదితరులు పాల్గొన్నారు.

# క్షణికావేశం- కుటుంబాలు నాశనం..

### ఒక్కరు కొడుకుని చంపితే ఒకరు తండ్రి ని హతమార్చాడు

### మెదక్ జిల్లా లో వరుసగా జరుగుతున్న సంఘటనలూ

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా బైండ్ల లక్ష్మణ్

మెదక్ జిల్లాలో ఎక్కడ చూసినా ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. మెదక్ జిల్లా నిజాంపేటలో మద్యం కొనుక్కోవడానికి పింఛన్ సొమ్ము ఇవ్వలేదని మద్యం మత్తులో ఉన్న కొడుకు తన తల్లిని హత్య చేశాడు. ఈ ఏడాది జూన్‌లో అమీన్‌పూర్‌లో ఓ మహిళ తన భర్తతో గొడవపడి ఇద్దరు పిల్లలను చంపేందుకు ప్రయత్నించింది. నీటిలోకి దూకే ముందు ఆమె తన ఇద్దరు పిల్లలను సరస్సులో పడేసింది. పోలీసులు మహిళ శ్వేత, ఆమె కుమార్తెను రక్షించగా, ఆమె కుమారుడు శ్రీహాన్స్ చనిపోయాడు. మరో రోజు సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం చౌకన్‌పల్లిలో నిత్యం టీవీకి అతుక్కుపోతున్నాడని తండ్రి మందలించడంతో యువకుడు నర్సప్ప తన తండ్రి మారుతిని గొడ్డలితో చంపేశాడు. మరో ఘటన ఆగస్టు 7వ తేదీన పెద్ద శంకరంపేటలో చోటుచేసుకుంది. శారీరకంగా, మానసికంగా వికలాంగుడైన తన కొడుకును ఓ వ్యక్తి హతమార్చాడు. మద్యం మత్తులో ఆ వ్యక్తి తన కుమారుడిపై విచక్షణా రహితంగా దాడి చేశాడు. సాయిలు అనే వ్యక్తి తన కుమారుడు ప్రదీప్ (17)పై కర్రతో దాడి చేశాడు. సాయిలు భార్య భూమమ్మ తన కుమారుడిని రక్షించేందుకు ప్రయత్నించగా, అతడు ఆమెపై కూడా దాడికి పాల్పడ్డాడు. భూమ్మమ్మ స్వల్ప గాయాలతో బయటపడింది. ఇటీవలి వ్యక్తులు తమ కుటుంబాన్నే చంపుకుంటున్న సంఘటనలు కుటుంబ వ్యవస్థ ఉనికిపై అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. వృద్ధులు, అంగవైకల్యం ఉన్నవారు, పిల్లలపై ఆధారపడిన వారు కొందరు బలిదానాలు చేస్తూ కుటుంబ వ్యవస్థ కాపాడుతుంటే.. మరి కొందరు కుటుంభారం మోయలేక క్షణికావేశంలో చిన్నాభిన్నం చేసుకుంటున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల మెదక్ జిల్లాలో కుటుంబ సభ్యులు తమ సొంత బంధువులను హత్య చేసిన సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. చిన్న చిన్న విషయాలకే కుటుంబ సభ్యుల హత్యలు జరుగుతున్నాయి. చిన్నచిన్న సమస్యలపై కూడా కుటుంబ సభ్యులు అసహనంగా మారడం మరో కారణం. మద్యానికి వ్యసనం ప్రధాన కారణాలలో ఒకటి అయితే, అనేక ఇతర కారణాలు కూడా ఉన్నాయి. సపర్యలు చేయలేక మానసిక వికలాంగుడైన కుమారుడిని ఓ తండ్రి దారుణంగా హత్య చేశాడు. హృదయ విదారకమైన ఈ సంఘటన మెదక్ జిల్లా పెద్దశంకరంపేటలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. పెద్దశంకరంపేటలోని ఇందిరాకాలనీకి చెందిన పిరైనోల్ల సాయిలు, భూమమ్మలకు





ప్రశాంత్, ప్రదీప్ (16) ఇద్దరు సంతానం. ప్రశాంత్‌కు వివాహం కాగా, పక్క పోర్షన్‌లో నివాసం ఉంటున్నాడు. చిన్నకుమారుడు ప్రదీప్(16) మానసిక వికలాంగుడు. సాయిలు హమాలీ పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ప్రదీప్ మానసిక వికలాంగుడు కావడంతో అతనికి ప్రతిరోజు తండ్రి సపర్యలు చేసేవాడు. పనిచేయనిదే పూట గడవని ఆ కుటుంబంలో ఇదో పెద్ద సమస్యగా మారింది. కొడుకును సాకలేక.. సపర్యలు చేయలేక సాయిలు విసుగుచెందేవాడు. నిత్యం ఈ బాధలు భరించలేక కొడుకును అంతమొందిస్తేనే ప్రశాంతత ఉంటుందని సాయిలు భావించేవాడు. 'వీడిని ఎన్ని రోజులు భరిస్తాం' అని తరచూ ఇంట్లో కూడా గొడవ పడేవాడు. క్రమంలో బుధవారం మద్యం సేవించాడు. తాగిన మైకంలో విచక్షణ కోల్పోయి కుమారుడిపై రోకలిబండతో దాడి చేశాడు. దీంతో ప్రదీప్ అక్కడికక్కడే మృతి చెందాడు. అడ్డుకోబోయిన తల్లిని నెట్టివేశాడు. విషయం తెలిసిన మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి, పెద్దశంకరంపేట ఎస్ఐ శంకర్ సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. నిందితుడు సాయిలును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా మృతుడి తాత పెంటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## నూతన ఏజెంట్‌ను సన్మానించిన ఐఎన్టీయూసీ నేతలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 5 గ్రూప్ ఏజెంట్ గా బదిలీపై వచ్చిన నూతన ఏజెంట్ శ్రీధర్‌కు ఐఎన్టీయూసీ నాయకులు ఘనంగా స్వాగతం పలికి, అనంతరం యూనియన్ గని పిట్ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గని అసిస్టెంట్ పిట్ కార్యదర్శి నంబయ్య, కేంద్ర కమిటీ నాయకులు మల్లారెడ్డి, ఏరియా నాయకులు మహేందర్ రెడ్డి, సదయ్య, యాదగిరి, మోతె రవి, బైరం స్వామి తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా ఆశీర్వదించండి

### భూక్య రాజేష్ నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో భాగంగా మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా పోటీ చేయుచున్న తనను మండలంలోని యువతి యువకులు ఆశీర్వదించాలని కాంగ్రెస్ యువజన నాయకుడు భుక్య రాజేష్ నాయక్ శనివారం ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా రాజేష్ నాయక్ మాట్లాడుతూ, మండలంలోని 18 నుండి 35 సంవత్సరాల వయస్సు యువతీ యువకులు తనను ఆశీర్వదిస్తూ, వారి ఓటును మొబైల్ ఫోన్లో విత్ ఐవైసి యాప్ ద్వారా ఓటు వేసి, తనను గెలిపించాల్సిందిగా కోరారు.

# 11.37 ఎకరాల ప్రభుత్వ భూమి పట్టగా మారింది.!

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్ జిల్లా మనోహరబాద్ మండలం కొండాపూర్ లో సర్వే నెంబర్ 144లో 11.37 ఎకరాల భూమిపై వివాదం నెలకొంది. గ్రామానికి సమీపంలో ఉన్న భూమిలో ప్రభుత్వం తెలంగాణ క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసింది.అలాగే కొంత భాగంలో గుడి, అంగన్వాడీ స్కూల్, బస్టాప్, వాటర్ ట్యాంక్ నిర్మించారు. దీంతో పాటు కొంత మంది ఆ భూమిలో నివాసం ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. ఈ భూమి గతంలో నరేంద్ర ప్రసాద్ పేరిట ఉంది. కానీ అప్పట్లో భూమి పన్ను చెల్లించకపోవడం మూలంగా 144 సర్వే నంబర్ లో ఉన్న 11.37 ఎకరాల భూమిని ఖరీజ్ ఖాతాలో చేర్చారు. ఇది ఖరీజ్ ఖాతాలో ఉన్నట్టు 2012లో ఉమ్మడి జిల్లా సర్వే రికార్డ్స్ సంగారెడ్డి ఏడీ నిర్ధారిస్తూ లేఖ ఇచ్చారు. కానీ 2019 లో మాత్రం ఈ భూమి పట్టా భూమిగా రికార్డులోకి మార్చి 2022లో ఏకంగా విక్రయాలు సాగించి వేరే వ్యక్తులపై పట్టా చేశారు. ఖరీజ్ ఖాతాలో ఉన్న భూమిని ప్రభుత్వం నుంచి తీసుకోవాలంటే ముందుగా ప్రభుత్వం నిబంధనల ప్రకారం చలనా చెల్లించి స్వాధీనం చేసుకోవాలి. కానీ అలాంటిది ఏదీ చేయకుండా రెవెన్యూ అధికారులు ఏకంగా ప్రైవేట్ వ్యక్తులకు పట్టా చేశారు. స్థానికులు మాత్రం సేత్వార్, కాస్రాలో 144లో ఉన్నా భూమి సర్కారు భూమిగా ఉన్నట్టు రికార్డులు చూపిస్తున్న రెవెన్యూ అధికారులు పట్టా చేయడంపై విమర్శలు చేస్తున్నారు. ఉద్దేశ్యం పూర్వకంగా రికార్డులు లేకుండాచేశారా? వాస్తవంగా లేవా?..ఒక వేళ రికార్డులు అందుబాటులో లేకుంటే డివిజనల్, జిల్లా ల్యాండ్స్ రికార్డ్స్ వద్ద పొందే అవకాశం ఉన్నా ఇప్పటి వరకు ఎందుకు తీసుకోలేదు అంటే కొండాపూర్ భూముల రిజిస్ట్రేషన్ వ్యవహారంలో గత అధికారుల హస్తం ఉందన్న అనుమానాలు బలంగా వినిపిస్తున్నాయి.




### బ్లాక్ లో వివాదాస్పద రిజిస్ట్రేషన్...!

కొండాపూర్ లో 144 సర్వే నంబర్ లో అక్రమంగా జరిగిన రిజిస్ట్రేషన్ లను బ్లాక్ లో పెడతామని జిల్లా అధికారులు హామీ ఇచ్చిన ఆచరణలోకి మాత్రం రాలేదు. కొండాపూర్ లో ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తులకు పట్టా చేయడంపై దిశ పత్రికలో వచ్చిన కథనానికి అప్పటి అడిషనల్ కలెక్టర్ రమేష్ స్పందించి కొండాపూర్ లోని వివాదాస్పదంగా మారిన భూమి రిజిస్ట్రేషన్ ను బ్లాక్ లో పెడతామని ప్రకటించారు. దీనితో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. కానీ కొన్ని నెలల తరవాత అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలకు బదిలీ కావడం తో ఇచ్చిన హామీ అమలు కాలేదు. దీనితో కొండాపూర్ గ్రామస్తులు అప్పటి కలెక్టర్ రాజర్షి షాకు ఫిర్యాదు చేశారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ ఆ భూమిని బ్లాక్ లో పెట్టాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కానీ కలెక్టర్ చెప్పినా ఆచరణలోని రాలేదు.

### చక్రం తిప్పుతున్న పెద్దమనుషులు

కొండాపూర్ లో ప్రభుత్వ భూమి అక్రమంగా పట్టాగా మార్చిన వైనం పై గ్రామస్తులు అలుపెరుగని పోరాటం చేస్తున్నా వెనకాల పెద్దల హస్తం అక్రమార్కులకు అండగా మారిందన్న ఆరోపణలు ఉన్నాయి. ఊరంతా కలిసి ప్రభుత్వ భూమిని కాపాడేందుకు ఒక వైపు పోరాటం చేస్తుంటే వెనకాల పెద్దలు అధికారులపై ఒత్తిడి తెచ్చి ముందుకు వెళ్లకుండా అడ్డుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

### నిర్ధారించని రెవెన్యూ శాఖ..!

కొండాపూర్ లో అక్రమంగా ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేశారని గ్రామస్తులు రెండేళ్లుగా పోరాటం చేస్తున్నారు. గ్రామానికి చెందిన ప్రభుత్వ భూమిని అక్రమంగా ప్రైవేట్ వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేశారని ఆందోళనలు నిర్వహించారు. అప్పటి కలెక్టర్ రాజర్షి షా, ప్రస్తుత కలెక్టర్ రాహుల్ రాజ్ తో పాటు అప్పటి ప్రభుత్వ మంత్రులు, ప్రస్తుత ప్రభుత్వ మంత్రులు, ఎంపీ లకు కొండాపూర్ లో ఉన్న సర్కారు భూములను కాపాడాలని వినతి పత్రాలు అందజేశారు. కోట్ల విలువైన భూమిని కాజేసిన వారినుంచి రక్షణ కల్పించాలని వేడుకుంటున్నారు. కానీ ఒక వైపు గ్రామస్తులు ఆందోళనలు చేసి అడ్డుకుంటున్నా మారో వైపు వివాదాస్పద భూముల్లో ప్రైవేట్ వ్యక్తులు ప్రహారి నిర్మాణం చేపడుతున్నారు. గతంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం బోర్డును సైతం కూల్చి వేసే ప్రయత్నం చేసినట్టు స్థానికులు తెలిపారు.

### చంద్రశేఖర్ రెడ్డి, తహాశీల్దార్, మనోహారాబాద్

కొండాపూర్ లోని సర్వే నంబర్ 144 లో ప్రస్తుతం తమ వద్ద ఉన్న రికార్డులు మాత్రం పట్టా భూమిగా ఉంది. కానీ గతంలో సర్కారు భూమి గా రికార్డుల్లో ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. కానీ తమ వద్ద పాత రికార్డులు లేవు. దీని వల్ల పట్టా భూమా ప్రభుత్వ భూమా అనేది నిర్ధారణ చేయాలని ఆర్డీవో ద్వారా జిల్లా కలెక్టర్ కు లేఖ రాశాం.. జిల్లా కలెక్టర్ నుంచి వచ్చిన దాన్ని బట్టి చర్యలు తీసుకుంటాం.

## బోధన్ పట్టణంలో బీఆర్ఎస్ నాయకుల సమావేశం



### కుక్కల బెడదను నియంత్రించాలి...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో కుక్కల బెడదను నియంత్రించాలని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ పట్టణంలో కుక్కల బెడద పెరిగిపోయిందని ప్రజలను,చిన్న పిల్లలను కరుస్తూ గాయాల పాలు చేస్తున్నాయని ఇంత జరుగుతున్నా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.పట్టణంలో ప్రధాన రహదారులు పూర్తిగా ధ్వంసం అయ్యాయని, కాలనీలలో ఏర్పడిన గుంతల వలన కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కొద్దిపాటి వర్షానికి గుంతలలో నీళ్లు చేరి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే.. మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు బెంజర్ గంగారం, నాయకులు సత్యం, రజాక్, రవిశంకర్ గౌడ్, ప్రవీణ్ జాదవ్, సాగర్ తదితరులు ఉన్నారు.

## టీఎంజేఎఫ్ రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలి

### సభ కరపత్రాలను ఆవిష్కరించిన టీఎంజేఎఫ్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి




తుంగతుర్తి ఈనెల 21న హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో జరిగే తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం (టీఎంజేఎఫ్) రాష్ట్ర ప్రథమ మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర నాయకులు కళాశ్రీ ప్రవీణ్ కోరారు. శనివారం మండల కేంద్రంలో సభ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. నిత్యం సమస్యల వలయంలో చిక్కుకొని మెరుగైన సమాజం కోసం వార్తల రాస్తూనే ఉండేవారు జర్నలిస్టులని, అలాంటి జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులు జరుగుతున్నాయని, అందులో దళిత జర్నలిస్టులపై ఎక్కువగా జరుగుతున్నాయని, గత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని, సమాజంలో ఇప్పటికీ దళిత జర్నలిస్టుల పట్ల వివక్షత కొనసాగుతోందని, రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం స్పందించి జర్నలిస్టులందరికీ ఇంటి స్థలం కేటాయించడంతోపాటు అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఇట్టి మహాసభకు ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, దనసరి సీతక్క, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని మాదిగ, మాదిగ ఉపకులాల జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టులు కొండగడుపుల ఎల్లయ్య, కొండగడుపుల లక్ష్మణ్, జెర్రిపోతుల రాంకుమార్, పోలెపాక రామచంద్రు, మచ్చ నర్సయ్య, బొంకూరి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మనిషిలో మానవత్వం లేకుండా పోతుందా..?

### పండు ముసలిపై అగాయిత్యం.. గొంతు నమ్మి హత్య..

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



కామంతో కళ్లుచూసుకుపోయిన కామాంధులు.. చిన్నా చితక.. ముసలి ముతక అనే తేడా లేకుండా.. వాంఛను తీర్చుకుంటున్నారు.. అంతేకాదు.. వారి ప్రాణాలను కూడా తీస్తున్నారు.. తాజాగా మెదక్ జిల్లాలో జరిగిన ఓ ఘటన తీవ్ర కలకలం రేపుతోంది.. మెదక్ జిల్లా టేక్మాల్ మండలం సాలోజి పల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. శ్రీ దత్తాశ్రమంలో ఒంటరిగా నివాసముంటున్న వృద్ధురాలి మెడలో ఉన్న బంగారు గుండ్ల పై కన్నేసిన ఓ దుర్మార్గుడు.. ఆ గుండ్లను కాజేసేందుకు పన్నాగం పన్నాడు. మద్యం మత్తులో అర్ధరాత్రి సమయంలో ఆశ్రమంలోకి చొరబడి వృద్ధురాలు అంజమ్మ (75) పై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఆ తర్వాత వృద్ధురాలి గొంతు నులిమి మట్టు బెట్టాడు.. అనంతరం వృద్ధురాలి మెడలో ఉన్న బంగారు గుండ్లను అపహరించి ఉడాయించాడు. అయితే, శివకుమార్ (28) అనే యువకుడు ఈ దారుణానికి పాల్పడ్డట్టుగా పోలీసులు తేల్చారు. టేక్మాల్ మండలం సాలోజిపల్లి గ్రామానికి చెందిన దుర్గయ్య, అంజమ్మ దంపతులకు నలుగురు సంతానం.. ఇద్దరు కొడుకులు ఇద్దరు కూతుళ్లు. వీరిలో ఇద్దరు కుమారులు మృతి చెందారు. పెద్ద కూతురు సాలోజిపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తితో వివాహాన్ని జరిపించారు. అనంతరం దుర్గయ్య అంజమ్మ దంపతులు వారి శేష జీవితాన్ని ప్రశాంతంగా దైవ చింతనలో గడిపేందుకు గత 20 ఏళ్ల క్రితం సాలోజిపల్లి గ్రామా శివారులో శ్రీ దత్తాశ్రమాన్ని ఏర్పాటు చేసి అక్కడే వారి జీవితాన్ని కొనసాగిస్తున్నారు. అనారోగ్య సమస్యలతో దుర్గయ్య గత కొద్ది సంవత్సరాల క్రితం కన్నుమూశాడు.. అయితే, దుర్గయ్య మృతి అనంతరం అంజమ్మ శ్రీ దత్తాశ్రమంలోనే ఒంటరిగా ఉంటూ తన శేష జీవితాన్ని గడుపుతుంది. ఈ నేపథ్యంలోనే అంజమ్మ కూతురు అల్లుడు ఆశ్రమానికి అప్పుడప్పుడు వచ్చి అంజమ్మ యోగక్షేమలపై ఆరా తీసేవారు. తమ వద్దే ఉండాలని కూతురు అల్లుడు ప్రాధేయపడిన అంజమ్మ నిరాకరించేదని అన్నారు. ఈ క్రమంలోనే నిన్న అర్ధరాత్రి అంజమ్మ అల్లుడు తన విధులు ముగించుకొని ఆశ్రమంలో ఒంటరిగా ఉంటున్న తన అత్తగారిని రోజువారీగా భోజనం ఇచ్చి పలకరించేందుకు వెళ్లిన సమయంలో అంజమ్మ స్పృహ కోల్పోయి.. మిగతాజీవిగా పడి ఉండడాన్ని గమనిచాడు. చీకట్లో శివకుమార్ కూడా ఉండడంతో అనుమానంతో నిలదీసేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో శివకుమార్ అంజమ్మ అల్లుడుపై కర్రతో దాడి చేసి పారిపోయాడు. ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అనంతరం నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ దారుణ ఘటనతో అంజమ్మ కుటుంబీకులు శోకసంద్రంలో మునిగిపోయారు

## అద్దె బస్సులకు 10 శాతం రాయితీ..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

శ్రావణ మాసం, ఇతర శుభ ముహూర్తాల నేపథ్యంలో ఆర్టీసీ బస్సులను అద్దెకు తీసుకొనే వారికి 10శాతం రాయితీ ఇస్తున్నట్లు బోధన్ డిపో మేనేజర్ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ సంస్థ ఎండీ సజ్జనర్ ఆదేశాల మేరకు బస్సు అద్దె కావాలనుకునే వారు ఎలాంటి అదనపు డిపాజిట్ చెల్లించనవసరం లేకుండా ప్రయాణించే దూరానికి, సమయానికి మాత్రమే చార్జిని చెల్లించాలన్నారు. సురక్షితమైన, సుశిక్షితులైన డ్రైవర్లచే నడుపబడే ఆర్టీసీ బస్సులను బుక్ చేసుకుని, 10శాతం రాయితీ పొందాలని సూచించారు. అవకాశం ఈ నెల 6 నుంచి సెప్టెంబర్ 3వరకు బుక్ చేసుకునే వారికి మాత్రమే వర్తిస్తుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు అసిస్టెంట్ మేనేజర్ 7382840367, సిస్టమ్ సూపెర్వైజర్ 9985602789 లను సంప్రదించాలని ఆయన సూచించారు.

## ప్రోటోకాల్ ఉల్లంఘనలపై స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు పిర్యాదు చేసిన ఎమ్మెల్యే కృష్ణారావు

### ప్రోటోకాల్ ఉల్లంఘనలు పునరావృతం ఐతే చర్యలు తప్పవు : కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్పల్లి నియోజకవర్గంలో ప్రోటోకాల్ ఉల్లంఘనలపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని కలిసి పిర్యాదు చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మూడు సార్లు ప్రజల మద్దతుతో భారీ మెజారీతో గెలుపొందిన తాను ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుంటే కొందరు అధికారులు ప్రోటోకాల్ ఉల్లంఘిస్తూ పనులు చేయకుండా పబ్బం గడుపుతున్నారని పిర్యాదు చేశారు. ప్రభుత్వం చేపట్టే పనులు కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతూ నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడుతుంటే ప్రభుత్వ అధికారులు స్పందించకపోవడాన్ని స్పీకర్ దృష్టికి తీసుకువెళ్లారు.. సాను కూలంగా స్పందించిన స్పీకర్ వెంటనే ప్రోటోకాల్ సంబంధిత విభాగాల ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి శాసనసభ్యుడి హక్కులకు భంగం కలిగించే అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రోటోకాల్ ఉల్లంఘనలు పునరావృతం ఐతే తీవ్ర చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఘనంగా శ్రీ రేణుక మాతా కళ్యాణం..

### జరిపించిన పుణ్య దంపతులు బైండ్ల రేణుక జంపయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి లక్ష్మణ్





ఉమ్మడి మెదక్ జిల్లాలకు చెందిన దుబ్బాక గ్రామస్తులైనట్టు వంటి బైండ్ల రేణుక జంపయ్య, కుమారుల శివా గిరి శ్రీ రేణుక ఎల్లమ్మ వారికి ఎల్లమ్మ ముని రాజు కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి కృపాకటాక్షాలు తమపై ఎల్లవేళలా ఉండాలని అమ్మ వారిని వేడుకున్నారు. అక్కడికి వచ్చినటువంటి బైండ్ల పంబల వారు పోతరాజుల విన్యాసాంతో రేణుక ఎల్లమ్మ, పరశు రాములు వేషాలతో, ఎల్లమ్మ తల్లి విశిష్టతను వివరించారు.

### రేణుక ఎల్లమ్మ చరిత్ర..

భారతదేశం ఒక పుణ్యభూమి. ఎందరో దేవతలకు జన్మస్థలంగా ప్రసిద్ధిగాంచిన ఈ నేలలోనే విష్ణుమూర్తి యొక్క దశావతారాలు పుట్టాయి, శట్ట్రుక్రవర్తులుగా పేరుగాంచిన హరిశ్చంద్రులు ఈ నేలపైనే జన్మమొందిరి, పంచ కన్యలైనటువంటి సీత, ద్రౌపది, మండోదరి, తారదేవి, అహల్యలను కనిన నేల ఇది. ఇటువంటి భారతదేశమందు యాగ యజ్ఞ ఫలాలుగా ఎందరో దేవతలు జన్మించిరి. అలా జన్మించి అందరికి ఆదర్శప్రాయంగా మారి అందరిపాలిట దైవంగా పరిగణించబడుతున్న వారిలో రేణుకాఎల్లమ్మ కూడా ఒకరు. రేణుకా దేవిని వివిధ ప్రాంతాలలో వివిధ నామాలతో పిలుస్తారు. ఒగ్గు కథ ప్రకారం శ్రుష్టికి పూర్వం త్రిమూర్తులను శ్రుష్టించి పసిపాపలుగా ఆడించి నందున తనని జగధంభ అని పిలుస్తారు.ఎల్లరకు అమ్మ కనుక ఎల్లమ్మ అని ఊరికి ఎల్లల్లో ఉండడం వలన ఎల్లారమ్మ అని, చండాల వాటికలో ఉద్భవిన్చినందున మాతంగి అని. లజ్జా గౌరీ అని క్షేమంకరి మాత అని కుంకుడు చెట్టు కింద వెలుచుట వలన కుంకుళ్ళమ్మ అని, ఆటలమ్మ మసూచి వంటి వ్యాధుల నివారణ చెయ్యడం వలన మారెమ్మ అని పోచమ్మ అని ముత్యాలమ్మ అని ఇలా వివిధ పేర్లతో కొనియాడుతారు భక్తులు. ఇంతటి మాహిమాన్వితమైనటువంటి ఈ దేవేరి శాక్షాత్తు పరమ శివుని స్వరూపము ఐనటువంటి జమదగ్ని మహర్షి యొక్క ఇల్లాలు. త్రికాల జ్ఞాని త్రినేత్రుడు ఐనటువంటి జమదగ్ని భార్య ఐనటువంటి రేణుకాదేవి శాక్షాత్తు పార్వతి యొక్క ప్రతిరూపముగా కొలుస్తారు జనులు. జమదగ్ని మహర్షికి అగ్ని మీద, రేణుకాదేవికి నీటి మీద నియంత్రణ శక్తి కలదు.

### రేణుకా జమధగ్నుల కల్యాణం :

రేణుక చిన్నప్పటి నుండి నుండి పరమ శివున్ని పరాశక్తిని పూజించి పరమ ధ్యాన నిమగ్నురాలై ఉండసాగింది.అది చూసిన రాజు అచ్చట ముచ్చట తీర్చుకోవలిసిన వయసులో ఈ ధ్యానములు తగినవి కాదని భావించి రేణుకకు వివాహము చేయధలిచెను.వివాహ ప్రస్తావన తెలియగానే రేణుక తనకి వివాహము వద్దని ఆ శక్తి శివ రూపాలను స్మరిస్తూ జీవనము గడ్పుతాను అని రాజుకి విన్నవించింది. రాజు కిన్నుడై రేణుకకు నచ్చ చెప్పి ఒప్పించెను. కాని రేణుక మాత్రం తన భక్తి ఎటువంటి ఆటంకము కలగకుండా అనుకువుగా ఉండే వరుడు కావాలని దానికి తానే తన రాజ్యంలో వరుణ్ణి వెతుకుతాను అని చెప్పి తన చెలికత్తెలతో వరుణ్ణి వెతుకుటకు రాజ్యము నందు విహరించిచుండెను. అప్పుడు రేణుక తమిళ దేశమందు పడవీడు గ్రామమందు విహరిస్తుండగా జమదగ్ని గురించి విని తన తపో నిష్టలను తెలుసుకొనుటకు ఆశ్రమము వద్దకు వచ్చి లోపలికి వెళ్ళుటకు ప్రయత్నించగా జమదగ్ని శిష్యులు ఆశ్రమములో స్త్రీలకు ప్రవేశము లేదని వార్లను ద్వారము వద్దనే అడ్డగించసాగెను. తాము రాజ్య రాకుమారులము అని చెప్పిన వినకుండా వాగ్వివాధమకు దిగెను. అది గమనించిన జమదగ్ని వచ్చినది ఆదిశక్తి స్వరూపము రేణుక అని తెలిసి వాళ్ళను లోపలి రమ్మని వచ్చిన కారణము అడుగగా రేణుకా దేవి జమదగ్నికి ఉచిత సత్కారములు చేసి తన వివాహ సంగతి మునివర్యులకు విన్నవించెను. అప్పుడు జమదగ్ని రేణుక సేవలకు సంతోషించి తాను ఇష్టపడిన వరునితో వివాహము కావలెను అని ఆశీర్వదించెను. అప్పుడు రేణుక జమదగ్నిని ఇష్టపడిన విషయము జమదగ్నికి చెప్పగా ఆ ముని ఇదంతా ఆ జగన్మాత ఆడుతున్న నాటకము అని తలిచి రేణుకను పరిక్షించదలిచి. రేనుకతో నీవు రాజకుమారివి అత్యంత సుకుమారంగా పెరిగిన బాలవు. తనని పెళ్లి చేసుకొని ఆ ఆశ్రమములో ఉండుటకు కొన్ని అర్హతులు నియమ నిష్టలు ఉండాలి అని అవి అన్ని నీలో పరిక్షిన్చాధలిచాను అని చెప్పి రేణుకను ఆశ్రమములో కొన్ని రోజుల ఉండి ఆశ్రమ కార్యములు చేయవలెను అని అనెను. వెంటనే రేణుక ఆభరణాలు అన్ని తీసేసి ముని వస్త్రాలు ధరించి ఆశ్రమ కార్యాలు నిర్వర్తిస్తూ జమదగ్నిని మెప్పించెను. అప్పుడు రేణుక వివాహముకి తన తండ్రికి సమాచారము అందించవలెను అని చెప్పి రాచ మందిరానికి బయలదేరెను. రేణుక తండ్రికి జరిగిందంతా విని సంతుష్టుడై జమదగ్ని వంటి ముని శ్రేష్ఠుల వద్ద తన కుమార్తె అత్యంత సురక్షితంగా సుభిక్షంగా ఉంటుంది అని భావించి రాజ్యమంతటా దండోరా వేయించ సాగెను. సకల్ దేవతలకు తన తరుపున ఆహ్వానము అందించెను. పార్వతీ పరమేశ్వరులకు ,లక్ష్మి నారాయణుడు,సరస్వతీ బ్రాహ్మలకు స్వర్గలోక అధిపతి ఇంద్రునకు ఇలా దేవుళ్ళకు దెవగనములకి ఆహ్వానము అందింది. రాజమంతతా కోలాహలముగా రేణుక కళ్యాణ వేడుకలు జరుపుకుంటున్నారు. రాజ్యమంతా పచ్చని పందిర్లతో ముత్యాల ముగ్గులతో అలంకృతమై స్వర్గాన్ని తలిపిస్తుంది. సకల దేవతలు సమక్షంలో జమదగ్ని రేణుకల కళ్యాణము అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగెను.

TIMES OF VARTHA (11-08-24)maa_times of varha main (13-2).qxd 8/11/2024 6:35 AM Page 6



## సినారె పురస్కారం అందుకున్న కాసర్ల

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్



మహాకవి సి.నా.రె.కళాపీఠం వారు ప్రతియేటా సాహితీవేత్తలకు, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో, అందించే సినారె సాహితీపురస్కారాన్ని శనివారం నాడు హైద్రాబాద్‌లో జరిగిన సినారె జయంతి వేడుకలలో ఇందూరు కవి డా.కాసర్ల అందుకున్నారు. శనివారం నాడు ప్రసిద్ధ కవి నందిని సిధారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో తెలంగాణ రాష్ట్రప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జె. చిన్నారెడ్డి చేతుల మీదుగా ఈ పురస్కారం కాసర్ల అందుకున్నారు. ఈ సభలో ప్రముఖ కవులు నాళేశ్వరం శంకరం, గంటా జలంధర్, కందుకూరి శ్రీరాములు, రఘువీర్ ప్రతాప్, టి. గౌరీశంకర్ పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో నారాయణి సిల్క్స్ షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన ప్రముఖ సినీనటి లావణ్య త్రిపాఠి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి





సిల్క్ ప్రపంచంలో సరికొత్త డిజైన్లతో విశిష్ట నాణ్యత ప్రమాణాలతో దూసుకుపోతున్న నారాయణి సిల్క్స్ తన మరో బ్రాంచ్ ని శనివారం సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ప్రక్కన కూకట్పల్లిలో ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ సినీనటి అందాల భామ లావణ్య త్రిపాఠి విచ్చేశారు. పండితుల మంత్రోచ్చారణ మధ్య ఆమె రిబ్బన్ కట్ చేసి నారాయణి సిల్క్స్ కూకట్పల్లి స్టోర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా లావణ్య త్రిపాఠి మాట్లాడుతూ పట్టు చీరలు అంటే తనకు చాలా ఇష్టమని వాటిలో కంచి పట్టు డిజైన్లు తనకు మరింత నచ్చుతాయని తెలిపారు. వివాహాది శుభకార్యాలకు పండుగలకు కావలసిన అన్ని రకాలు అన్ని తరాల వారికి కావలసిన డిజైన్లు వీరి దగ్గర అందుబాటులో ఉన్నాయని ప్రతి ఒక్కరూ ఈ స్టోర్ను దర్శించి తమకు ఇష్టమైన కంచి పట్టు తదితర పట్టు వస్త్రాలను ఎంచుకోగలరని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. సాంప్రదాయేతర వస్త్రాలు ధరించి యువతులు మహిళలు కూడా పట్టు వస్త్రాలకు ఆకర్షితులు అవుతారని నారాయణి సిల్క్స్ లో అటువంటి వారందరికీ కావలసిన కలెక్షన్ అందుబాటులో ఉందని ప్రతి ఒక్కరు స్టోర్ ను సందర్శించాలని లావణ్య త్రిపాఠి విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా కీర్తిశేషులు పుంజాల శివశంకర్ 95వ జయంతి వేడుకలు

### ఘన నివాళులు అర్పించిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కీర్తిశేషులు పుంజాల శివశంకర్ 95వ జయంతి వేడుకలు మాజీ కేంద్రమంత్రి, హైకోర్టు మాజీ న్యాయమూర్తి, హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి, న్యాయశిఖరం కీర్తిశేషులు దివంగత నేత పుంజాల శివశంకర్ 95వ జయంతి సందర్భంగా శనివారం ఉదయం కూకట్ పల్లి, బాగ్ అమీర్, వార్డ్ ఆఫీస్ దగ్గర, బంగారు మైసమ్మ గుడి పక్కన ఉన్న బీసీ జెండా దిమ్మ దగ్గర జాతీయ బీసీ సంక్షేమ సంఘం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, బీసీ సంక్షేమ సంఘం, మున్నూరు కాపు సంఘం, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తెల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో, గుండడి యాదగిరి, ఆకుల వీరస్వామి సమక్షంలో జరిగిన కార్యక్రమమునకు కూకట్‌పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి పుంజాల శివశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతు శివ శంకర్ బీసీ నేతగా, కేంద్ర మంత్రిగా, న్యాయమూర్తిగా, గవర్నర్‌గా ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు. కూకట్ పల్లి జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్ , అడబాల షణ్ముఖ, పులగం సుబ్బు, వివేకానంద నగర్ బిజెపి పార్టీ డివిజన్ అధ్యక్షుడు దానబోయిన నర్సింహారావు , సురేష్ ,అల్లం మహేష్ కుమార్, రాకేష్, కృష్ణ, కరీం, సోలమన్ రాజు, జోరపురి అశోక్ తదితరులు పాల్గొని ఘన నివాళులర్పించారు.

## నా ప్రతిష్టను దెబ్బతీసేందుకు బిజెపి, జెడిఎస్ కుట్ర

మైసూరు పట్టణాభివృద్ధి సంస్థ(ముడా) ప్లాట్ల కేటాయింపుకుంభకోణంలో తనపైన తప్పుడు ఆరోపణలు చేసి తన ప్రతిష్టను దెబ్బతీయడానికి ప్రతిపక్ష బిజెపి, జెడిఎస్ ప్రయత్నిస్తున్నాయని కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఆరోపించారు. అటువంటి కుటిల యత్నాలకు తాను లొంగిపోయే ప్రసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు. శనివారం నాడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ తనపై చేస్తున్న ఆరోపణలను రాజకీయంగా, చట్టపరంగా ఎదుర్కొంటానని ఆయన స్పష్టం చేశారు. హెచ్‌డి కుమారస్వామి, బిఎస్ ఎడియూరప్ప, బివై విజయేంద్ర, అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు ఆర్ అశోకలతోసహా ప్రతిపక్ష నాయకుల అవినీతి గుట్టును బటయపెడతానని, వారు పాల్గొన్న కుంభకోణాలను బయటపెట్టి దర్యాప్తు నివేదికల ఆధారంగా వారిపైన చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు.

# ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

### సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ పథకం పునరుద్ధరించాలి

### ఐక్య ఉపధ్యాయ ఫెడరేషన్ డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) 50వ అవతరణ దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ నగరంలో పతాకాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి ఓ. రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి. సత్యానంద్, ఓ. రమేష్ మాట్లాడుతూ 1974 ఆగస్టు 10న ఆవిర్భవించిన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) రెండు తెలుగు రాష్ట్రాల్లో స్వర్ణోత్సవాలు జరుపుకుంటుందన్నారు. యుటిఎఫ్ ఉపాధ్యాయ ఉద్యమాన్ని శిఖరాగ్రాన నిలిపి ఐక్య ఉద్యమాలు నిర్మించి, ప్రముఖ విద్యావేత్తలు చుక్కా రామయ్య, ప్రొఫెసర్ కె. నాగేశ్వర్, లక్ష్మణ్ రావు, బాల సుబ్రమణ్యం లాంటి 9 మందిని ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ లుగా గెలిపించుకొని, ఉపాధ్యాయులకు రీ గ్రూపింగ్ స్కేలు సాధించడం, అప్రెంటిస్ విధానం రద్దు, రెండు సంవత్సరాల కాలానికి రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు సాధించడం, 2008లో 13 రోజుల సమ్మె జయప్రదం చేయడం, 2009లో ఉపాధ్యాయులకు 32వేల పదోన్నతులు సాధించడం, 2005 నుంచి సిపిఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ తో మూడుసార్లు చలో పార్లమెంట్, రాష్ట్ర స్థాయిలో పలు ధర్నాలు నిర్వహించి రాష్ట్ర వ్యాప్తంగా ఐక్య ఉద్యమాన్ని నిర్మించి సెప్టెంబర్ 1ని పెన్షన్ విగ్రహ దినంగా పాటిస్తూ నిరంతరం పోరాటం చేస్తూ వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ గా ఇక్కడ, ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ గా ఏ.పీ. లో నిరంతరం విద్యారంగ బాగు కోసం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యాయాత్ర నిర్వహించి ప్రాథమిక పాఠశాలలకు తరగతి ఒక టీచర్, తరగతికి ఒక గది ఉండేటట్టుగా అభివృద్ధి చేసి ఇంగ్లీష్ మీడియం ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఫలితంగా ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రారంభించింది, కోవిడ్ సమయంలో వలస కార్మికులకు ఉపాధ్యాయుల ద్వారా విరాళాలు సేకరించి నిత్యవసర సరుకులు పంపిణీ చేసింది, లాక్ డౌన్ సమయంలో విద్యార్థులు చదువుకు దూరం కాకూడదని తల్లిదండ్రులను సంప్రదించి సర్వే నిర్వహించి ఆన్లైన్ క్లాసులు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి ఆన్లైన్ క్లాసులను ప్రారంభించడానికి కృషి చేసిందన్నారు. పండిత, పీఈటి పోస్టుల అప్గ్రేడేషన్ సాధించి 2010 కన్నా ముందు అపాయింట్ అయిన ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇప్పించి 2023- 24 లో 25వేల ప్రమోషన్లు సాధించడం, తెలంగాణలో మొదటి పిఆర్సి 30% ఫిట్మెంట్ తో సాధించడం, సిపిఎస్ రద్దు కోసం చేసిన నిరంతర పోరాట ఫలితంగా డెత్ గ్రాటిటి సాధించడం జరిగిందని తెలిపారు. రాబోయే కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 5571 పీఎస్ హెచ్ఎమ్ పోస్టులు మంజూరు చేసి డి ఎడ్, బీ ఎడ్ వారితో ఉమ్మడిగా పదోన్నతులు ఇవ్వాలని, సర్వీస్ రూల్స్ సవరణకు ముందున్న స్కూల్ అసిస్టెంట్ తెలుగు, హిందీ, ఫిజికల్ డైరెక్టర్ పోస్టులను ఎస్జీటీ లతో సహా ఉమ్మడిగా ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలనీ, బదిలీ అయిన ఎస్జీటీలు అందరినీ రిలీవ్ చేయాలనీ, గురుకుల పాఠశాలల టైం టేబుల్ ఉదయం 9 నుంచి సాయంత్రం 4:15కు మార్చాలని, కేజీబీవీ, యూ ఆర్ ఎస్ సిబ్బందికి బేసిక్ పే చెల్లించాలని, గురుకుల, కేజీబీవీ, యు ఆర్ ఎస్ ఉపాధ్యాయులకు నైట్ డ్యూటీ నుంచి విముక్తి కలిగించి బోధన వృత్తికే పరిమితం చేయాలనీ డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి, విద్యారంగానికి మరింత నిధులు పెంచి అన్ని పాఠశాలల్లో మెరుగైన భౌతిక సౌకర్యాలు కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వాల్సిన పెండింగ్ డి.ఏ.లు వెంటనే ప్రకటించాలని, పిఆర్సి నివేదికను బహిర్గతపరిచి 30% ఫిట్మెంట్ కి తగ్గకుండా పీ ఆర్ సి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ నిజామాబాద్ జిల్లా ట్రెజరర్ ఎమ్. మల్లేష్, జిల్లా కార్యదర్శులు జి. గంగాధర్, ఎన్. రాజారామ్, వి. సాయన్న, జిల్లా కమిటీ సభ్యులు ఎమ్. బాజన్న, ఎస్. భూమేశ్వర్, సోన్ పేట్ గంగాధర్, ఎల్. శంకర్, టి. కపిల్ దేవ్, ఎమ్. రవీందర్, లక్ష్మి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు : బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అధికారులను హెచ్చరించారు. కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్ డివిజన్ ఇందిరా గాంధీ పుర దగ్గర్లో రూ 60 లక్షలతో నూతనంగా నిర్మితమవుతున్న సిమెంట్ రోడ్డు పనులను అయన పరిశీలించారు. డివిజన్ అధ్యక్షుడు స్థానిక నాయకులు ఈ రహదారి నిర్మాణంలో నాణ్యత లోపంతో జరుగుతుందని రమేష్ కు ఫిర్యాదు చేయడంతో ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి శనివారం పరిశీలించారు. అక్కడి నుండే ఇఇ శ్రీనివాస్, డిఇ ఆనంద్, ఏఇ పవన్ లతో ఫోన్లో మాట్లాడి రహదారి నిర్మాణ నాణ్యత పై ప్రశ్నించారు. దీనిపై క్వాలిటీ కంట్రోల్ సర్టిఫికెట్ తమకు అందజేయాల్సిందిగా సూచించారు. బస్తిలోని మంచినీటి సమస్యపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్ గృహప్రవేశానికి వెళ్లి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు అంతకంటే ముందు కాంగ్రెస్ నాయకుడు సాధు ప్రతాపరెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, నాగిరెడ్డి, గొట్టేముక్కల వెంకటేశ్వరరావు, రమేష్, బాకీ వరహాలస్వామి, పెంటయ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## దత్తాపూర్ లో ఘనంగా తీజ్ పండుగ సంబరాలు

### బంజారాల సంస్కృతి సంప్రదాయాల ప్రతీకగా తీజ్ పండుగ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

నిజామాబాద్ జిల్లాలోని నందిపేట మండలంలో గల దత్తాపూర్ గ్రామంలో బంజారాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే తీజ్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. దత్తాపూర్ తండా కమిటీ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. బంజారాలు ప్రతి సంవత్సరం ఈ పండుగను ఆనందోత్సహాల మధ్య జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం. తొమ్మిది రోజులపాటు జరుపుకునే ఈ పండుగలో భాగంగా ప్రతిరోజు ప్రణాళికను అనుసరిస్తూ సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పడుతున్నారు. గోధుమ గింజల ప్రత్యేక పండుగగా జరుపుకునే ఈ తీజ్ పండుగ సందర్భంగా మొదటిరోజు గోధుమలను నానబెట్టి ప్రతిరోజు వాటికి పవిత్ర పూజల ద్వారా మొలకలు ఎత్తేందుకు నీరు పోయడం వంటి ఆచారాలను మహిళలు ప్రతిష్టాత్మకంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తుంటారు. అవి మొలకలెత్తిన తర్వాత చివరి రోజైన తొమ్మిదవ రోజు భారీగా ఊరేగింపు నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని చేపడుతుంటారు. ఈ నేపథ్యంలో దత్తాపూర్ తండా కమిటీ ఆధ్వర్యంలో పూజారి భరత్ సింగ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఊరేగింపును ప్రారంభించారు. ఇందులో భాగంగా భారీ ఎత్తున డీజే సౌండ్ ల మధ్య చిన్నలు, పెద్దలు, మహిళలు, పురుషులు అంతా కలిసి చిందులేస్తూ ఉత్సాహంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపు మార్గమధ్యలో బంజారాల సంస్కృతి సంప్రదాయాలను చాటారు. ఈ కార్యక్రమంలో దత్తాపూర్ తండా కమిటీ నాయకులు బాదావత్ నారాయణ, మూడ్ తారా నాయక్, మూడ్ కిష్ట్యా నాయక్, ధర్మా నాయక్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## యుఎస్ఎఫ్ఐ నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ కమిటీ ఎన్నిక

### కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా హెచ్. గణేష్, పోషమైన మహేష్

### ఇందూరు జిల్లా కార్యదర్శి పెద్ది సూరి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




యు ఎస్ ఎఫ్ ఐ నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. యూఎస్ఎఫ్ఐ ఇందూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలో గల స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం కమిటీ అధ్యక్ష కార్యదర్శులను యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పెద్ది సూరి పత్రిక సమావేశంలో ప్రకటించారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ ఇందూరు జిల్లా కార్యదర్శి పెద్ది సూరి మాట్లాడుతూ విద్యారంగా సమస్యల పరిష్కారం కొరకు యుఎస్ఎఫ్ఐ నిరంతరం అలుపెరగని పోరాటాలు నిర్వహించడాన్ని చూస్తూ అనేకమంది విద్యార్థులు యువకులు, ఆకర్షితులై యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంలో పనిచేయడం కొరకు ముందుకు వస్తున్నారని అన్నారు. అలాగే యూఎస్ఎఫ్ఐ భగత్ సింగ్ ను ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ విద్యార్థుల్లో చైతన్యాన్ని పెంపొందిస్తూ, సామాజిక సమస్యల పట్ల అవగాహన కలిగిస్తూ, ఒక అత్యున్నతమైన సమాజ నిర్మాణం కొరకు విద్యార్థుల్ని, యువకులను, ప్రజలను తయారు చేస్తుందని అన్నారు. అదేవిధంగా నిజామాబాదు నగరంలో అనేక వేల సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రభుత్వ విద్యా సంస్థలు అనేకమంది మేధావులను సమాజానికి అందించిన ఘనత గల జిల్లా అని, కానీ ఇందుర్ జిల్లా అనేక విద్యారంగా సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడని అన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి పోరాట మార్గమే సరైందని, నూతనంగా ఏర్పడిన నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ కమిటీ, ఆ రకమైన కృషి చేయాలని ఆకాంక్షిస్తూ నూతనంగా ఎన్నికైన నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు గణేష్, మహేష్ కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ నియోజకవర్గ నాయకులు వేణు, మారుతి, శివ, సంతోష్, భీమ్ శంకర్, రాజు సందీప్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి అడ్డాగా నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



మున్సిపాల్ అధికారిపై జరిగిన ఏసీబీ దాడుల పై నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా ఘాటుగా స్పందించారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అంటేనే అవినీతికి కేరఫ్ అడ్డాగా మారిందని, తను గెలిచినప్పటి నుంచి ఇదే విషయం పై పలుమార్లు హెచ్చరించిన సందర్భాలు ఉన్నాయన్నారు. శుక్రవారం రోజున ఓ అధికారి ఇంట్లో జరిగిన ఏసీబీ దాడుల్లో 6 కోట్లకు పైగా నగదు, పెద్దమొత్తంలో బంగారు ఆభరణాలు, విలువైన ఆస్తుల దస్తవేజులు దొరకడమే ఇందుకు నిదర్శనం అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ శాఖల్లో అవినీతి తిమింగిలాలు ఇంకా ఉన్నాయని, అవినీతి ప్రక్షాళన ఇంకా జరగాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. ఈ అవినీతి పరులైన అధికారులు ఉన్నంత కాలం సామాన్యులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందని ద్రాక్షల మిగిలిపోతాయాని అసహనం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమీషనర్, జిల్లా కలెక్టర్ క్రిందిస్థాయి అధికారులపై శాఖల పై ఎప్పటికప్పుడు న్యాయ సమీక్షా నిర్వహించుకొని ప్రజలకు న్యాయభద్ధమైన పాలన అందించాలని, అలాగే నగర ప్రజల నుంచి దోచుకున్న ప్రతి పైసా నగర అభివృద్ధికే ఖర్చుపెట్టాలని సూచించారు. ఆ సొమ్ముపై నగర ప్రజలకే హక్కు ఉంటుందని, ఏసీబీ అధికారులు రికవరీ చేసిన అక్రమ ఆస్తులు తిరిగి మునిసిపల్ ఖాతాలో జమచేసి అభివృద్ధికి ఖర్చు చేయాలనీ డిమాండ్ చేసారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
11-08-2024


## పదిరోజుల్లో 12ట్రాన్స్ఫార్మర్ లు ధ్వంసం..

## కాయిల్స్ చోరీ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండలంలో ట్రాన్స్ఫార్మర్ లను ధ్వంసం చేసి అందులోని విలువైన రాగిని, ఆయిల్ ను గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడుతున్నారు. తాజాగా ఎడపల్లి మండలంలోని ఏఆర్పీక్యాంప్ గ్రామ శివారులో ప్రధాన రోడ్డుపై శుక్రవారం గుర్తుతెలియని దుండగులు రెండు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను, ఠాణాకలాన్ శివారులో ఒక ట్రాన్స్ఫార్మర్ ను ద్వంసం చేసి విలువైన ఆయిల్ ను కాపర్ ను ఎత్తుకెళ్లారు.ఎడపల్లి మండలంలో గత10 రోజుల్లో 12 ట్రాన్స్ఫార్మర్లను దొంగలు ఇలా రాగి కాయిల్స్ ,ఆయిల్ చోరీ చేయడం జరిగిందని,దీనిపై ఎడపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని ఇంచార్జి ఏఈ ఆనంద్, లైన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ లు తెలిపారు.

## మృతుల కుటుంబాలకు

## పారుపాటి శ్రీనివాసరెడ్డి చేయూత

టైమ్స్ఆఫ్ వార్త-రాయపర్తి:



వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం పెర్కవేడు గ్రామానికి చెందిన మామిండ్ల గౌరమ్మ, మెరుగు పద్మ, కాయితోజు అమృతమ్మలు వివిధ కారణాలతో ఇటీవల కాలంలో మృతి చెందగా, వారి కుటుంబాలకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పారుపాటి శ్రీనివాసరెడ్డి శనివారం నిత్యవసర సరుకులను అందజేశారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ, ఆపదలో ఉన్న నిరుపేదలను ఆదుకుంటున్న శ్రీనివాసరెడ్డిని గ్రామస్తులు, నాయకులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, వెంకన్న, తెలంగాణ రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు రాథోడ్ సురేందర్ నాయక్, ఎన్ఎస్ యుఐ పీహెచ్సీ నాయకుడు సుధాకర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తీగల సాయిలు, బండి కుమార్, పుల్లూరు దామోదర్, గడ్డం సుధాకర్, బండి రాజేంద్రప్రసాద్, మేడి శ్రీనివాస్, షాపురం సాయిలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ బావిలో పడి వ్యక్తి మృతి

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కడారి గూడెం గ్రామంలో శనివారం ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి రిటైర్డ్ ఆర్ఎస్సై వంగాల చల్మా రెడ్డి(65) మృతి చెందారు. మృతునికి భార్య, ఇద్దరు కూతుర్లు, కుమారుడు ఉన్నారు. ఇద్దరు కూతుళ్ళకు పెళ్ళిళ్ళు అయ్యాయి. కుమారుడు విదేశాలలో ఉన్నాడని, తండ్రి మరణవార్తతో బయలు దేరాడని గ్రామస్తులు తెలిపారు. చల్మా రెడ్డి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## బ్రెజిల్‌లో కుప్ప కూలిన విమానం



బ్రెజిల్ సావో పాలో రాష్ట్రంలో ఒకగేటెడ్ నివాస భవనాల సముదాయంలో శుక్రవారం ఒక ప్రయాణికుల విమానం కూలిపోగా విమానంలోని 61 మందీ మరణించారని, ఆ ప్రాంతంలో పొగల మధ్య శిథిలాలు కనిపించాయని అధికారులు, సంస్థ వోపాస్ అధికారులు వెల్లడించారు. సావో పాలోకు వాయువ్యంగా దాదాపు 80 కిలో మీటర్ల దూరంలోని విన్‌హెడో నగరంలో విమానం కూలిన ప్రదేశంలోని నివాసులలో ఎవరైనా మరణించారా అన్నది అధికారులు తెలియజేయలేదు. కానీ, దుర్ఘటన స్థలంలో ప్రత్యక్ష సాక్షులు స్థానిక నివాసుల్లో మృతులు ఎవరూ లేరని చెప్పారు. తమ విమానం ఎటిఆర్ 72 రెండు ఇంజన్ల టర్బోప్రాప్ 57 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బందితో సావో పాలో అంతర్జాతీయ విమానాశ్రయం గ్వారుల్‌హోస్‌కు వెళుతుండగా విన్‌హెడోలో పతనమైందని వోపాస్ తెలియజేసింది. విమాన సంస్థ ప్రయాణికుల పేర్లతో జాబితా విడుదల చేసింది. అయితే, వారి జాతీయతను సంస్థ వెల్లడించలేదు. నిరుడు జనవరి తరువాత ఎక్కువ మంది మరణించిన విమాన ప్రమాదం ఇది. నిరుడు జనవరిలో నేపాల్‌లో యెతి ఎయిర్‌లైన్స్ విమానం ఎటిఆర్ 72 దిగే సమయంలో కూలిపోగా 72 మంది మృతి చెందారు. దక్షిణ బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాషియో లులా డ సిల్వా ఒక కార్యక్రమంలో ఈ విమాన ప్రమాద వార్తను తెలియజేస్తూ ఒక నిమిషం మౌనం పాటించవలసిందని సభికులను కోరారు. ఆయన శుక్రవారం సాయంత్రం మూడు సంతాప దినాలు ప్రకటించారు. విమానం బ్లాక్ బాక్స్‌ను వెలికితీసినట్లు సావో పాలో భద్రత సీనియర్ అధికారి ఒకరు తెలిపారు.

# జర్నలిస్టుల సంక్షేమం కోసమే వెల్ఫేర్ కమిటీ

**నూతనంగా ఏర్పడిన వెల్ఫేర్ సొసైటీ**

**కార్యవర్గానికి ఘన సన్మానం**

**జర్నలిస్టుల సంక్షేమం కోసం అలుపెరుగని**

**కృషి చేస్తాం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎల్లవేళలా సమయాన్ని కేటాయిస్తూ నిరంతరం అలుపెరుగని కృషి చేస్తామని జర్నలిస్టు వెల్ఫేర్ సొసైటీ తెలిపింది. శనివారం జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏర్పడిన వెల్ఫేర్ సొసైటీ (2024-25 ) కార్యవర్గానికి సన్మాన కార్యక్రమాన్ని నగరంలోని ప్రెస్ క్లబ్ లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణ, కోశాధికారి సందీప్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మండే మోహన్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం వెల్ఫేర్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో అధ్యక్షునిగా గంగారెడ్డి, కార్యదర్శిగా బొంపల్లి రాజు, కోశాధికారిగా గూడెం రాజేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రతన్ లింగాల, వైస్ ప్రెసిడెంట్ లు గా గుండాజి శ్రీనివాస్, నారోటీ సురేందర్, పులగం శ్రీకాంత్, జాయింట్ సెక్రటరీలుగా ఆనంద్ పాల్, రాకేష్, బైర శ్రీకాంత్, శ్రీధర్, శ్యామ్ ను ఎన్నుకొని వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రెండు సంవత్సర కాల పరిమితితో వెల్ఫేర్ సొసైటీని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ సొసైటీ జర్నలిస్టుల కష్టాల్లో ఉన్న జర్నలిస్టులకు ఆర్థికంగా చేయూతను అందించడంతో పాటు మేమున్నామని భరోసాను ఈ కమిటీ ఇవ్వనుందని అన్నారు. ఈ కమిటీ జర్నలిస్టులకు మునుపెన్నడూ లేని విధంగా సేవలందించాలని కోరుతున్నామన్నారు. ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు గంగారెడ్డి మాట్లాడుతూ.. మాపై నమ్మకంతో వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కమిటీ కోసం ఎల్లవేళలా సమయాన్ని కేటాయిస్తూ, జర్నలిస్టుల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేస్తామని అన్నారు. ఏ ఒక్క జర్నలిస్టు కష్టాల్లో ఉన్న ఆదుకునేందుకు సిద్ధంగా ఉంటామని అన్నారు. అందరి సహకారంతో సేవలు అందిస్తామన్నారు. ఈ నియమకానికి సహకరించిన అన్ని జర్నలిస్టు సంఘాలకు, ప్రెస్ క్లబ్ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు కొట్టూరు శ్రీనివాస్,పంచారెడ్డి శ్రీకాంత్, వాగ్మరే సుభాష్, కర్క రమేష్, కొక్కు రవి కుమార్, సదానంద్, హైమద్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొల్లూరి రేవంత్ మృతిపై విచారించి, దోషులను కఠినంగా శిక్షించాలి

**ఆర్.ఎస్.పి. దళిత ప్రజా సంఘాల డిమాండ్**

టైమ్స్ఆఫ్ వార్త-పర్వతగిరి:







మృతుడు రేవంత్ కుమార్

వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన కొల్లూరి రేవంత్ కుమార్(28), జూన్ 8న ఉదయము దాదాపు రెండు గంటల ప్రాంతంలో రోడ్డు యాక్సిడెంట్ జరిగిందని, ఆ తర్వాత దాదాపు 4 గంటల ప్రాంతంలో తన తండ్రికి ఫోన్ చేసి చెప్పడంపై పలు అనుమానాలు ఉన్నాయని, రేవంత్ కుమార్ మృతిపై విచారించి, దోషులను బయటపెట్టి, కఠినంగా శిక్షించాలని రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ (ఆర్ఎస్పి) రాష్ట్ర కమిటీ సభ్యుడు వల్లందాస్ కుమార్, అంబేద్కర్ ఫెలోషిప్ రాష్ట్ర అవార్డు గ్రహీత, అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బిర్రు కుమారస్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పర్వతగిరి మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ మృతుని తండ్రి కొల్లూరి నాగరాజు తన కుమారునికి జరిగిన అన్యాయాన్ని బుధవారం పలు రకాల పత్రికా ప్రకటన ద్వారా వచ్చిన సమాచారంపై స్పందించి, ఈ ప్రకటన విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రేవంత్ కుమార్ మృతిపై విచారణ చేపట్టి, నిందితులను బయటపెట్టి, కఠినంగా శిక్షించాలనే సమాచారాన్ని చూసామని, మృతుని తండ్రి నాగరాజు తెలిపిన విధంగా హైదరాబాదులోని సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై కాంతయ్య, కానిస్టేబుల్ విశాల్ కేసును పక్కదోవ పట్టించి, దోషులను కాపాడే ప్రయత్నం చేశారని, యాక్సిడెంట్ జరిగిన బైకును పోలీస్ స్టేషన్ కు తీసుకురాకుండా నిర్లక్ష్యం వహించడం ఎందుకో అర్థం కావడం లేదని వారు ప్రశ్నించారు. తక్షణమే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన కొల్లూరి రేవంత్ కుమార్ మృతిపై బాలానగర్ ఇన్స్పెక్టర్ నిష్పక్ష పాతంగా విచారించి, దోషులు ఎంతటి వారైనా బయటపెట్టి, కఠిన శిక్ష పడేవిధంగా చూడాలని కోరారు. మృతుడు రేవంత్ కుమార్ జూన్ 8వ తారీకున ఉదయము గంటలు 1:25 నిమిషాలకు తన దగ్గరి మిత్రునికి ఫోన్ చేశాడంటే, ఆ సమయంలో ఏదో జరిగిందోనని అర్థమవుతుందని, అదే రోజు రాత్రి గం.2:00 తర్వాత రోడ్ యాక్సిడెంట్ జరిగినట్లు, గంటలు 2:30 నిమిషాలకు 108 అంబులెన్స్ కు ఫోన్ చేసినట్లు చూపారని, ఈ మధ్యకాలంలో ఏమి జరిగిందో గుర్తించి, దోషులను బయటపెట్టి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇట్టి విషయంపై సైబరాబాద్ కమిషనరేట్ సమగ్ర విచారణ జరిపించి, వాస్తవాలను బయటికి చెప్పవలసిన బాధ్యత ఉందని వారు గుర్తుచేశారు. లేనిచో ఆర్ఎస్పి, దళిత ప్రజా సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.

# జర్నలిస్ట్ యోగి రెడ్డి, కూతురు ఆధ్య రెడ్డికి క్యాండిల్స్‌తో జర్నలిస్టుల నివాళులు

- **ప్రభుత్వం మృతికి గల కారణాలపై విచారణ చేపట్టి, బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి**
- **గుండెల్ని పిండేసిన తండ్రి, కూతురుల బలవన్మరణం**
- **కంటతడి పెట్టిన వర్ధన్నపేట జర్నలిస్టులు..**







బలవన్మరణం చెందిన జర్నలిస్టు యోగిరెడ్డి, కూతురు ఆధ్య రెడ్డి

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో శుక్రవారం రాత్రి కూతురుతో సహా ఆత్మహత్య చేసుకున్న తొలి వెలుగు స్టాఫ్ రిపోర్టర్ యోగి రెడ్డి, తన కూతురు ఆధ్యారెడ్డి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని శనివారం వర్ధన్నపేట జర్నలిస్టులు క్యాండిల్స్ తో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు అజీజ్ (సాక్షి), మల్లేపాక కుమారస్వామి (ఆంధ్రప్రభ), దొమ్మటీ భానుచందర్ (బిగ్ టీవీ)లు మాట్లాడుతూ..... జర్నలిస్టు యోగి రెడ్డి, తన కూతురు ఆధ్యరెడ్డి బలవన్మరణంపై ప్రభుత్వం వెంటనే విచారణ చేపట్టి, వారి మరణానికి గల కారణాలను గుర్తించి, ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మృతుడు యోగిరెడ్డి ప్రాణంగా ప్రేమించే తన కూతురు ఆద్యారెడ్డిని ఇన్ని రోజులు అల్లారుముద్దుగా పెంచుకుని, ఎలాంటి పరిస్థితుల నేపథ్యంలో కూతురు మరణానికి కారణమై, తను బలవన్మరణం చెందిన సంఘటన యావత్ లోకాన్ని, జర్నలిస్టుల గుండెల్ని పిండేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభు త్వం ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన జర్నలిస్టుల సమస్యలను, సంక్షేమాన్ని విస్మరించి పట్టించుకున్న పాపాన పోలేదని, గతంలోనూ జరిగిన ఇలాం టి సంఘటనలే అందుకు నిదర్శనమన్నారు. ప్రజల సమస్యలపై ప్రభుత్వాలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం సమస్యలపై పోరాటం చేస్తూ, ప్రభుత్వం ప్రజల మధ్య వారధిగా ఉంటూ సమాజాన్ని మేలుకోలిపే జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వాలు (పాలకులు) పట్టించుకోవాలన్నారు. ఇకనైనా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రాజేష్, జయకృష్ణ, సంపత్, సురేష్, భాస్కర్, నాగరాజు, నరేష్, వేణు, పట్టణ అధ్యక్షుడు మైస సురేష్, సిలివేరు కుమారస్వామి, పూజారి రఘు, తుమ్మల శ్రీధర్, కొండేటి శ్రీనివాస్, ప్రకాష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులాల సత్యాగ్రహ దీక్షకు సంపూర్ణ మద్దతు

## తెలిపిన ఎంపీ రవిచంద్ర

టైమ్స్ఆఫ్ వార్త-హైదారాబాద్:





కులగణన చేపట్టి, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42%రిజర్వేషన్స్ కల్పించాలంటూ బీసీ కులాలు సత్యాగ్రహ దీక్షను హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద చేపట్టారు. శనివారం బీసీ కులాలు చేపట్టిన ఈ దీక్షకు రాజ్యసభలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....బీసీల న్యాయమైన హక్కుల సాధనకు సత్యాగ్రహ దీక్ష చేస్తున్న యువ కిశోరాలకు అభినందనలు తెలిపారు. చట్టసభలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల న్యాయమైన వాటా, కులగణన కోసం మీరు చేస్తున్న ఉద్యమాలకు సంపూర్ణ మద్దతు తెలిపారు. జనాభాలో సగ భాగానికి కంటే ఎక్కువ ఉన్న మన బీసీలకు రాజకీయాలలో తీవ్ర అన్యాయం జరుగుతున్నదని, ప్రధాని నరేంద్ర మోడీ బీసీ అయి ఉండి కూడా కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని అన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో బీసీలకు సముచిత గౌరవం లేదు. మున్నూరుకాపు, ముదిరాజ్, యాదవ, విశ్వ బ్రాహ్మణులు, రజకులు మంత్రివర్గంలో నేటికీ ఒక్కరూ కూడా లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కులగణనను వెంటనే చేపట్టాలని, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42%రిజర్వేషన్స్ కల్పనకు మనమందరం మరింత సంఘటితమై, పోరాడి న్యాయమైన హక్కుల్ని సాధించుకుందామని బీసీలకు పిలుపునిచ్చారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
11-08-2024
8

## అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు

(మొదటి పేజీ తరువాయి)..

ఆప్షన్ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ అర్హతలపై విస్తృత స్థాయిలో అభిప్రాయ సేకరణకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు తక్షణమే లేఖలు రాసి సూచనలు తీసుకోవాలని పౌర సరఫరాల శాఖ కమిషనర్, ఎక్స్ అఫీషియో కార్యదర్శి డీఎస్ చౌహాన్‌కు మంత్రి ఉత్తమ్ సూచించారు. దారిద్ర్య రేఖకు దిగువన (బీపీఎల్) ఉన్నవారెవరూ తెల్ల కార్డు అవకాశం కోల్పోకుండా అధ్యయనం జరగాలనేదే ఉద్దేశంగా పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కార్డుల జారీకి సంబంధించి డాక్టర్ ఎన్.సి.సక్సేనా, సుప్రీంకోర్టు స్పెషల్ కమిషనర్‌గా పనిచేసిన హర్షమందర్ కమిటీ, పట్టణ ప్రాంతాల్లో కార్డుల జారీకి సంబంధించి హాషీమ్ కమిటీ ముసాయిదా నిబంధనలపై అధ్యయనం చేయాలని అధికారులను మంత్రివర్గ ఉప సంఘం ఆదేశించింది. రాష్ట్రంలో 65 లేదా ఆపైన వయసుండి, ఏ ఆదాయ వనరులు లేనివారికి అన్నపూర్ణ కార్డులు జారీ చేస్తున్నట్లు అధికారులు ప్రస్తావించారు. అర్హులందరికీ తెల్లకార్డులు జారీ చేస్తామన్న ఉత్తమ్.. సక్సేనా కమిటీ సిఫారసులను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. సక్సేనా, హాషీమ్ కమిటీ సిఫారసుల ప్రకారం.. ఒంటరి మహిళలతో పాటు సామాజికంగా వెనుకబాటుకు గురైన వర్గాలకు, ఆదివాసీ గిరిజను (చెంచులు, కోలామ్స్, తోటి, కొండరెడ్లు)లకు, భూమి లేని వ్యవసాయ కూలీలు, అసంఘటిత కార్మికులు, ప్రత్యేక వైకల్యం ఉన్నవారికి అన్నపూర్ణ అంత్యోదయ కార్డులు ఇవ్వాలి. ఇప్పటికే జారీ చేసిన కార్డుల్లో కొత్త సభ్యుల (16,36,687) చేర్పునకు వచ్చిన 11,33,881 దరఖాస్తులను ఆమోదిస్తే రూ.495 కోట్లు, కొత్త కార్డులకు వచ్చిన 10 లక్షల దరఖాస్తుల (31.60 లక్షలమందికి సంబంధించి)ను ఆమోదిస్తే ఏటా రూ.956 కోట్ల భారం పడనుంది.

# వర్ధన్నపేట కాళిక వైన్స్‌లో దొంగల బీభత్సం




కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు



టైమ్స్‌ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణం ఆర్టిసి బస్టాండ్ ప్రాంతంలోని కాళిక వైన్స్ లో దొంగలు పడ్డ సంఘటన చోటు చేసుకుంది. వర్ధన్నపేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం రాత్రి 10:00 గంటలకు షాపు నిర్వాహకులు తాళం వేసి వెళ్లి, శనివారం ఉదయం షాపు తీయడానికి రాగానే, షాపు వెనుక భాగంలో తలుపులు తెరిచి ఉన్నాయి. దీంతో షాపు నిర్వహకులు సమాచారం అందించిన ఫిర్యాదు మేరకు, వెంటనే వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య, సిఐ సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో సంఘటన స్థలానికి చేరుకుని విచారించగా, వైన్ షాప్ తాళాలు పగలగొట్టి షాపులోకి చొరబడిన దొంగలు రూ.40, 000వేల నగదు, మద్యం సీసాలను ఎత్తుకెళ్లి, సీసీ కెమెరాలు పగలగొట్టి, హార్డ్ డిస్క్ ను సైతం ఎత్తుకెళ్ళారని నిర్వాహకులు తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## వయనాడ్‌కు చేయూతనిస్తాం


(మొదటి పేజీ తరువాయి)..



కూడా సందర్శించారు. ఆయన అక్కడ తమ ప్రియతములను కోల్పోయిన ఇద్దరు పిల్లలతో సహా బాధితులు కొందరితో మాట్లాడారు. తమ కష్టనష్టాలను ప్రధానికి వివరిస్తూ కన్నీళ్లు పెట్టుకున్న బాధితుల శిరస్సులు, భుజాలపై ఓదార్పుగా ఆయన చేతులు వేశారు. క్షతగాత్రులు చికిత్స పొందుతున్న డాక్టర్ మూపెన్స్ వైద్య కళాశాలకు కూడా మోడీ వెళ్లి కొందరిని పరామర్శించారు. అవసరమైన సహాయం అందజేస్తామని వారికి ఆయన హామీ ఇచ్చారు. సమీక్ష సమావేశం ముగిసిన తరువాత ప్రధాని మోడీ కల్పెట్టలోని ఎస్‌కెజెఎం హయ్యర్ సెకండరీ స్కూల్‌కు బయలుదేరి వెళ్లారు. ఆయన అక్కడి నుంచి హెలికాప్టర్‌లో కన్నూర్ విమానాశ్రయానికి తిరిగి వెళ్లారు.


# తూతూ మంత్రంగా ముగిసిన స్వచ్ఛదనం - పచ్చదనం?

(మొదటి పేజీ తరువాయి)..



ఇరువైపులా ఎండిన చెట్లను తొలగించలేదని, ప్రతి శుక్రవారం ప్రజలు డ్రై డే పాటించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టలేదని ఆయన వార్డుల ప్రజలు ఆరోపిస్తున్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమం అమలు విషయంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయకుండానే కార్యక్రమం చేపట్టారని కౌన్సిలర్లు అర్పిస్తున్నారు. అంతేగాక పట్టణంలో ప్యాచ్ వర్క్ లో చేపట్టేందుకు 20 లక్షల నిధులు కేటాయించినారే తప్ప సదరు కాంట్రాక్టర్ ఏ మేరకు పనులు చేపడుతున్నాడా లేక తు తు మంత్రంగా పనులు చేపట్టుతున్నాడా అన్న విషయం సదరు ఇంజనీరింగ్ విభాగం అధికారులకే తెలియకపోవటం శోచనీయమని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పట్టణంలోని ప్రతివాళ్ళలో కూరుకపోతున్న చెత్తకూడల్లను గుర్తించి, చెత్త తీసుకువెళ్లే వాహనాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు జిపిఎస్ అమర్చి పర్యవేక్షించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ప్యాచ్ వర్క్ చేపట్టిన కాంటాక్ట్ పనుల నాణ్యత ప్రమాణాలను పరిశీలించి చర్యలు చేపట్టాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

### భువనగిరి మున్సిపల్ కమిషనర్ వివరణ



భువనగిరి మున్సిపల్ కమిషనర్ రామానుజన్ రెడ్డి

ఐదు రోజుల బృహత్తర కార్యక్రమానికి 5 లక్షల మున్సిపల్ జనరల్ ఫండ్ మాత్రమే ఖర్చు చేశాం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల నాలుగు నుండి తొమ్మిదవ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమాన్ని మున్సిపల్ సిబ్బందితో చేపట్టామని భువనగిరి మున్సిపల్ కమిషనర్ రామానుజన్ రెడ్డి శనివారం తెలిపారు. ఈ కార్యక్రమం పట్టణంలోని 35వాళ్లలో చేపట్టామన్నారు, ఈ మేరకు మున్సిపల్ జనరల్ ఫండ్ నుండి 5 లక్షల రూపాయలు మాత్రమే ఖర్చు చేశామని తెలిపారు. కాంట్రాక్టర్ చేపట్టిన ప్యాచ్ వర్క్ పనులలో నాణ్యత ప్రమాణాలు లోపించినట్లు తమ శాఖ సిబ్బంది విచారణలో జరిగినట్లయితే కఠిన చర్యలు చేపడతామని కమిషనర్ తెలిపారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాదులు ప్రజలకు సోకకుండా ప్రతిరోజు ప్రతి వార్డులలో ఫాగ్ కొనసాగింస్తున్నామని వివరించారు. ఆయా వార్డులలో నెలకొని ఉన్న సమస్యలు తమ దృష్టికి వస్తే సత్వరమే చర్ల చేపడతామని వివరించారు.

# నేడు సీతరామ ట్రయల్ రన్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



గోదావరి నదిపై చేపట్టిన సీతారామ ప్రాజెక్ట్ ప్రారంభానికి సిద్ధమవుతోంది. ఈ ప్రా జెక్టుకు చెందిన మూడు పంప్ హౌస్‌లు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయని రాష్ట్ర నీటి మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా ఆగస్ట్ 15న ఆ మూడు పంప్ హౌస్ లను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. బాగంగా ఈ ఆదివారం రోజు ట్రయిల్ రన్ మొదలు పెడుతున్నట్లు తెలిపారు. ప్రాజెక్ట్‌కు చెందిన మూడు పంప్ హౌస్‌ల ప్రారంభోత్సవ ఏర్పాట్లతో పాటు సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ అనుమతుల పై మంత్రి ఉత్తమ్ శనివారం స చివాలయంలో నీటి శాఖ అధికారులతో ప్రత్యే క సమీక్ష సమావేశం నిర్వహించారు. శా ఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, సహాయ కార్యదర్శి ప్రశాం త్ జీవన్ పాటిల్, ఈఎన్సీ అనిల్ కుమార్, డిప్యూటీ ఈ ఎన్సీ కే.శ్రీనివాస్ తదితరులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. పంప్ హౌస్‌ల ప్రారంభోత్సవం రోజు ఖమ్మం జిల్లా వైరా లో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్‌కు గోదావరి జలాల నుంచి 67 టీఎంసీల కేటాయింపుల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిందని ఆయన వెల్లడించా రు. సీతారామ లిఫ్ట్ ఐరిగేషన్ నిర్మాణపు పనులను వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ప్రతి ఎకరాకు నీరందించి సేద్యంలోకి తేవాలన్న రాష్ట్ర ప్ర భుత్వ సంకల్పానికి అనుగుణంగా నీటి శాఖాధికారులు పనులను వేగవంతం చేయాలని అదేశించా రు. ప్రాజెక్ట్ నిర్మాణపు అనుమతులు చివరి దశకు చేరడంతో పాటు గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డుకు చేరిందని తెలిపారు. అదే సమయంలో సుప్రీంకోర్టు తో పాటు కేంద్ర పర్యావరణం అటవీ శాఖాల అనుమతుల పై దృష్టి సారించి సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరపాలని అధికారులకు ఆయన సూచించారు. అదే సమయంలో కాలువల నిర్మాణంలో అడ్డుగా ఉన్న రైల్వే క్రా సింగ్ ల వద్ద నిర్మాణం ఆగి పోకుండా ఉండేలా ఆ శాఖ తో చర్చించి ఒక నిర్ణయం తీసుకోవాలన్నారు. 34.561, 37.551 కిలోమీటర్ల వద్ద ఉన్న క్రాసింగ్ ల విషయమై మంత్రి ఉత్తమ్ ప్రస్తావిస్తూ రైల్వేశాఖతో చర్చించి ఆ శాఖ నిబంధనల మేరకు సత్వరం నిర్ణయం తీసుకోవాలన్నా రు. ప్యాకేజ్ 1,2 లకు సరిపడా భూసేకరణను వెంటనే చేపట్టాలన్నారు. రెండు ప్యాకేజీల కు అవసరమయ్యే 3వేల ఎకరాల భూసేకరణ సత్వరమే చెప్పట్టగలిగేతే ని ర్దేశిత లక్ష్యానికి సకాలంలో చేరుకోగలుతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మొత్తం త్వరితగతిన పూర్తి అయితే 3 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణతో పాటు, కొత్తగా రెండు లక్షల 60 వేల ఎకరాల ఆ యకట్టుకు సేద్యంలోకి వస్తున్నందున పనులు వేగం పెం చాలని మంత్రి ఉత్తమ్ అధికారులకు ఉద్బోధించారు.

## హిమాచల్ ప్రదేశ్‌లో ఆకస్మిక వరదలు.. 128 రోడ్లు మూసివేత



హిమాచల్ ప్రదేశ్‌లో శనివారం పలుప్రాంతాల్లో ఉరుములు , మెరుపులతో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈమేరకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. ఆగస్టు 16 వరకు భారీ వర్షాలు పడతాయని వాతావరణ విభాగం హెచ్చరించింది. నహన్‌లో శుక్రవారం సాయంత్రం నుంచి అత్యధికంగా 168.3 మిమీ వర్షపాతం నమోదైంది. సంధోల్‌లో 106.4 కిమీ, నగ్రోటా సూరియన్‌లో 93.2 మిమీ , ధౌలకువాన్‌లో 67 మిమీ, జుబ్బర్‌హట్టిలో 56.2 మిమీ , కందఘహట్టిలో 45.6 మిమీ వర్షపాతం నమోదైంది. భారీ వర్షాలకు పలు ప్రాంతాలు జలమ యమై, రోడ్లు దెబ్బతిన్నాయి. వంతెనలు కొట్టుకుపోయాయి. విద్యుత్, నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. కొండచరియలు విరిగి పడుతుండడంతో ముందు జాగ్రత్తగా 128 రోడ్లను అధికారులు మూసివేశారు. మండి, సిర్మౌర్, సిమ్లా, కులు, జిల్లాల్లోని అనేక ప్రాంతాలకు వరద ముప్పు పొంది ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. జూన్ 27 నుండి ఆగస్టు 9 మధ్య కురిసిన భారీ వర్షాలకు రాష్ట్రంలో 100 మందికి పైగా మృతి చెందారు. రూ.842 కోట్ల వరకు నష్టం వాటిల్లింది

## విలీనమైన విప్లవ కార్మిక సంఘాలు



టైమ్స్‌ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:

భారతదేశ వ్యాప్తంగా పీడిత ప్రజలైన కార్మిక వర్గంపై జరుగుతున్న దోపిడీకి వ్యతిరేకంగా పోరాడే 2 విప్లవ కార్మిక సంఘాలు దేశ రాజధాని ఢిల్లీలో శనివారం విలీనం కావాలని నిర్ణయించాయి. అందులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీడీ వర్కర్స్ సింగరేణి జూట్ మిల్లు గ్రామపంచాయతీ మున్సిపల్ వర్కర్స్ కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులలో పనిచేస్తున్న భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్ టియు) మరో జాతీయ కార్మిక సంఘమైన ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ)తో ఐక్యం కావాలని నిర్ణయించారు. సంఘటిత అసంఘటితరంగాలలో చురుకుగా పనిచేస్తున్న టియుసిఐ, ఐఎఫ్టియుల కలయిక చారిత్రాత్మకం. కార్మిక వర్గపోరాటాల కు ఒక దిక్సూచిలా మారబోతుంది. ఐఎఫ్టియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వనమాల కృష్ణ, కే.సూర్యం, టీయుసిఐ ఆల్ ఇండియా అధ్యక్షుడు అమ్రేష్ పటేల్, ఉపాధ్యక్షుడు ఉమాకాంత్ లు మాట్లాడుతూ.... మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ సర్కార్ భారత కార్మిక వర్గాన్ని దోచుకోవటానికి నూతన లేబర్ కోడ్లను జూలై 1 నుంచి అమలు చేస్తుందని, వీటికి వ్యతిరేకంగా విశాల ఐక్య కార్మిక ఉద్యమాన్ని నిర్మించటమే లక్ష్యంగా రెండు సంస్థలు విలీనం కావాలని నిర్ణయించాయని తెలిపారు. కార్మికులను మతాల ప్రాతిపదికన విభజిస్తూ, పెట్టుబడిదారులకు సామ్రాజ్యవాదులకు లాభాల కోసం చేస్తున్న కుటిల ప్రయత్నాలను సంఘటితంగా తిప్పి కొట్టాలని అన్నారు. రెండు సంఘాలు ఐక్యమై దేశవ్యాప్తంగా అన్ని వర్గాల కార్మిక వర్గాన్ని ఐక్యత కోసం ప్రయత్నం చేస్తూ నిరంతర పోరాటాలకు విశాల కార్మిక ఉద్యమాలను నిర్మించే కర్తవ్యాన్ని చేపట్టామని తెలిపారు. తెలంగాణ కర్ణాటక, మహారాష్ట్ర, కేరళ, గోవా, తమిళనాడు, గుజరాత్, చతిస్గడ్, ఒరిస్సా, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల నుండి వివిధ సెక్షన్ కార్మిక వర్గాలకు నాయకత్వం వహిస్తున్న ప్రతినిధులు హాజరై, చర్చలో పాల్గొన్నారు. ఢిల్లీలోని సైనికపూర్ సి141 హాల్లో జరిగిన ఈ మీటింగ్ నూతన ఉత్తేజాన్ని నింపుతుందని, స్వతంత్ర కార్మిక సంఘాలు అనేకం ఐక్యతను స్వాగతిస్తున్నాయని తెలిపారు. పలు కార్మిక రంగ సమస్యలపై తీర్మానాలను ఐక్య సమావేశం చేసింది. ఈ ఐక్యత చర్చల్లో ఐఎఫ్టియు మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొత్తపల్లి రవి, బిళ్ళకంటి సూర్యం పాల్గొని, ఐక్యతను స్వాగతిస్తూ ప్రసంగించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066